RNI.No.TELTEL/2000/00272
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :73 ‖ హైదరాబాద్ ‖ ఆదివారం, మార్చి 30, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12




## సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం...

: బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్



కుత్బుల్లాపూర్, మార్చి 29,(వుదయం ప్రతినిధి ),బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ లో నివాసం ఉంటున్న బీవీవీ సత్యనారాయణ కు సీఎం సహాయ నిధి కింద మంజూరు అయిన రూ. 1,20,000/-చెక్కును ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యతో ఆసుపత్రుల పాలై ఆర్ధికంగా సమస్యలు ఎదుర్కొంటున్న వారికీ సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఅర్ఎస్ పార్టీ ఆర్గనైజషన్ సెక్రటరీ సాంబశివారెడ్డి, కురుమూర్తి, రవీందర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని అన్నారు.




## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం..



కుత్బుల్లాపూర్, మార్చి 29,(వుదయం ప్రతినిధి ),తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో మల్కాజిగిరి పార్లమెంట్ ఉపాదక్ష్యులు కోలన్ లీడర్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ హనుమాన్ టెంపుల్, ప్రగతినగర్ ఎలిఫెంట్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జండా ఆవిష్కరణ, ఎన్టీఆర్ చిత్రపటానికి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, పాదచారులకు మజ్జిగ పాకెట్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడిపి మాజీ ప్రధాన కార్యదర్శి పరిమి శ్రీనాథ్, టిడిపి సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్, వారణాసి రాము, కావూరి వినయ్, శశి, చలసాని కృష్ణ, ప్రసాద్, రమణ, వెంకట కృష్ణ టిడిపి సీనియర్ నాయకులు అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.












# సంపాదకీయం


## మావోయిస్టులతో చర్చలే పరిష్కారం!

ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. (ఆ హక్కు ఇప్పటికున్న చట్టాన్నీ, సంప్రదాయాన్నీ దాటిపోయేది కావచ్చు. లేదా ఏ చట్టమూ ఏ సంప్రదాయమూ ఒప్పుకోజాలనిది కావచ్చు.) అంటారు మానవ హక్కుల నేత డాక్టర్ కే. బాలగోపాల్. ఇది మావోయిస్టులు, పాలకులు ఇరువర్గాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశం. పౌర సమాజం సైతం ఆలోచించాల్సిన అంశం. ఇప్పుడు డాక్టర్ కే. బాలగోపాల్ విశ్లేషణ మరింత చర్చ జరుగాల్సిన సందర్భమిది. ఎందుకంటే క్రమంగా మావోయిస్టుల భావజాలానికి బహిరంగంగా ప్రజలు అండగా నిలిచే పరిస్థితి లేదు. మావోయిస్టులు కోరుకునే వ్యవస్థను ప్రజలు తమ హక్కుగా భావించే పరిస్థితి కూడా లేదు. ఇదే పాలకులకు వరంగా మారి చట్టంలోనూ సంప్రదాయంలోనూ లేని కొత్త హక్కు అన్నట్లుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఈ దేశపౌరులపైనే ( మావోయిస్టులు కూడా మనుషులే, ఈదేశ పౌరులే అనే భావంతో చెప్తున్న మాట ఇది ) ఈ దేశ సైన్యంతో యుద్ధం చేయిస్తున్నారు. మరోవైపు తమ భావజాలాన్ని ప్రశ్నించినా లేదా ఏమాత్రం అభ్యుదయంగా ఆలోచించినా వారిని ప్రమాదకరంగా భావించి మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై, ఖూూూ ఉపా, దేశద్రోహం చట్టం క్రింద అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, మరి కొందరు కోర్టుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది. పాలకులు తమకు వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పక్షాలను గానీ సహించలేకపోతుందనే ఆరోపణల్లో నిజం లేకపోలేదు. ఎందుకంటే ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడుతూనే ఉంది. దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో తెచ్చిన చట్టాలు కూడా ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే. ఇవన్నీ పాలకుల తీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.అయితే ముందే చెప్పినట్లుగా... ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. ఈ విషయం సరిగ్గా ఇప్పుడు మావోయిస్టులు, పాలకులు అన్వయించుకున్నప్పుడు ఖచ్చితంగా ఒక ప్రశ్న తలెత్తుతుంది. మావోయిస్టులు చట్టంలోనూ, సంప్రదాయంలోనూ లేని హక్కు కోసం వారి ఆచరణ ఉన్నట్లు పాలకులు భావించినట్లైతే మరి ఏ చట్టంలోను ఏ సంప్రదాయంలో ఉన్న హక్కులాగా ఆపరేషన్ కగార్ పేరుతో పాలకులు మావోయిస్టులపై యుద్ధానికి దిగినట్లు..? చట్టంలో ఉన్నహక్కును, ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధంగా, రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛా హక్కును ఉపయోగించుకునే మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామ్యిక వాధులపై అర్బన్ నక్సల్స్ ముద్రవేసి, ఆ పేరుతో చంపడమో, లేక బంధించడమో, లేక కేసులు పెట్టి భయపెట్టడమో చేస్తున్నారంటే ఏ చట్టంలోని, ఏ సంప్రదాయంలోని హక్కుతో పాలకులు చేస్తున్నట్లు..? ఇప్పటివరకు అధికారిక సమాచారం ప్రకారం 20214 %-% 2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 8719 'ఉపా' కేసులు నమోదయ్యాయంటే అతిశయోక్తి కాదు. అయితే వాటిలో శిక్షలు పడినవి 222 మాత్రమే.

ఆ ఎనిమిదేండ్లలో 14,809 మంది ఉపా కింద అరెస్టయితే, 356 మందిపైనే నేరాభి యోగాలు రుజువయ్యాయి. ఉపా కేసుల బనాయింపు పాలకుల కనుసన్నల్లోనే సాగుతోందనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. ఈ చర్యలను ప్రజాస్వామ్య పాలనకగా చూడగలమా..?ఇక మావోయిస్టులపై యుద్ధంలో 2000వ సంవత్సరం నుండి 2025 మార్చ్ 21 వరకూ భారత దేశవ్యాప్తంగా 5549 సంఘటనలు నమోదు అయినట్లు ఒక అంచన. ఈ సంఘటనలల్లో పోలిసులు, భద్రత దళాల మరణాల సంఖ్య 2704 కాగా, మావోయిస్టుల మరణాల సంఖ్య 4712 మందిగా ఉన్నది. ఈ ప్రాణ నష్టానికి, ఈ యుద్ధానికిఈ పేరుతో సమాజంలో ఉన్న అలజడికి ఇరుపక్షాలు బాధ్యులే అనేది గుర్తించాలి. మావోయిస్టులు చట్టం, సంప్రదాయంలోనూ రెండో హక్కు కోసం ఉద్యమించడం నేరమైనప్పుడు, ఒక భావజాలాన్ని యుద్ధంతో అంతమొందించాలని చూడటం కూడా పాలకులకు తగదు. ఇది మావోయిస్టులు కోరుకునే హక్కులాగే పాలకులు కూడా మరో హక్కు కోసం చేస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది. అది ఈ దేశంలో ఏ భావజాలం లేకుండా పాలకులు చెప్పే భావజాలమే ఫైనల్ గా ఉండాలని అది హక్కుగా భావించి చేస్తున్న యుద్ధం లాగా మిగిలిపోతుంది. అందుకోసమే అటు మావోయిస్టులు, ఇటు పాలకవర్గాలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. యుద్ధం ఫలితాలు చరిత్రలో రక్తపు చరిత్రగా లిఖించబడుతున్నప్పుడు మరో పరిష్కార మార్గాన్ని ఎంచుకోవడానికి సిద్ధపడటంలో వెనుకాడాల్సిన అవసరం లేదు. అందుకే యుద్ధం కంటే శాంతియుత చర్చలతో రాజకీయ పరిష్కారానికి మావోయిస్టులు, పాలకులు సిద్ధపడాలి. అందుకు ఇరువర్గాలు సంసిద్ధంగా ఉండాలి. దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాస్వామిక వాదులు, పౌరసమాజం చర్చలకు దారులు వేయాలి. మావోయిస్టులు, పాలకులు అందుకు ద్వారాలు తెరువాల్సిన అవసరం ఉంది. అలాంటప్పుడే ప్రజాస్వామ్యానికి మేలు.

# సమతా మమతల పర్వం ఈదుల్ ఫిత్ర్

ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సమాజం జరుపుకునే పర్వదినం ఈదుల్ ఫిత్ర్ . దైవం ప్రసాదించిన అనుగ్రహాల్లో ఈదుల్ ఫిత్ర్ , ఈదుల్ అజ్హా ప్రముఖమైనవి. ఈపండుగలు తమ స్వభావం రిత్యా అన్ని పండుగలకన్నా ఉత్తమమైనవి. ఇస్లాం ప్రకారం ముస్లింలు జరుపుకుంటున్న ఈదుల్ ఫిత్ర్ మొదటిది. రెండవది ఈదుల్ అజ్హా, రమజాన్ ఉపవాసాలు తు.చ తప్పక పాటించమన్న దైవాదేశానికనుగుణంగా ముస్లింలు ఉపవాసాలు పాటించగలిగినందుకు, ఆతాలూకు ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేయడానికి, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకోడానికి ఈపండుగ జరుపుకుంటారు. ఎందుకంటే, దేవుడు మానవులకు అనేక మేళ్ళు చేశాడు. రుజుమార్గం చూపాడు. ఏమార్గం మంచిది.. ఏమార్గం చెడ్డది.. మానవుల సాఫల్య వైఫల్యాలు ఎందులో ఉన్నాయి.. వారిఆధ్యాత్మిక, నైతిక, సామాజిక, సాంస్కృతిక, ఆర్ధిక, రాజకీయ రంగాలు ఎలా ఉండాలి.. ఏసూత్రాలు, నియమాలు పాటిస్తే జీవితం సార్ధకమవుతుంది..ఇత్యాది అనేక మార్గదర్శక సూత్రాలను నేర్పడానికే రమజాన్ నెలలో పవిత్ర ఖురాన్ గ్రంధాన్ని అవతరింపజేశాడు. ఇంతటి మహత్తర గ్రధం అవతరించిన నెల ఎంత శుభప్రదమైనదో మనం అర్ధం చేసుకోవచ్చు. అందుకే ముస్లింలు పండుగరోజు దేవుని దర్బారులో హాజరై, రమజాన్ లో ఉపవాసాలు పాటించే శక్తిని, సద్బుద్ధిని ప్రసాదించినందుకు కృతజ్ఞతలు చెల్లించుకుంటారు. కేవలం దేవుని ప్రసన్నత పొందడానికి, పరలోకంలో సత్ఫలితాలు సాధించడానికి రమజాన్ నెలంతా పగటిపూట ఉపవాసాలు పాటించి, రాత్రివేళ తరావీహ్ నమాజుల్లో నిలబడి పవిత్ర ఖురాన్ వినగలగడం నిజంగా దైవానుగ్రహమే. దానికి ఆయనకు ఎంత కృతజ్ఞత చూపినా తక్కువే. ఈదుల్ ఫిత్ర్ దేవుని మన్నింపు లభించే శుభదినం. దాసుడు ఎలాంటి పరిస్థితిలోనైనాసరే పశ్చాత్తాప హృదయంతో ఆయన వైపుకు మళ్ళదలచుకుంటే దైవం అతణ్ణి తన కారుణ్యఛాయలోకి తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాడు. ఒక విషయం యదార్ధమని తెలిసినా దానికనుగుణంగా నడుచుకోడానికి చాలామంది



ముందుకురారు. ఇదే మానవుల బలహీనత. దీన్ని అధిగమించడంలోనే విజ్ఞత దాగిఉంది. పుట్టిన ప్రతిమనిషీ గిట్టక తప్పదన్న విషయం ఎంతసత్యమో, ఈ అశాశ్వితమైన దేహం నుండి ఆత్మ ఎప్పుడు విడిచి వెళుతుందో కూడా ఎవరికీ తెలియదు. అందుకే ఆత్మజ్యోతి ఆరిపోకముందే జాగృతమై దైవం వైపుకు మరలాలి. తప్పులను, లోటుపాట్లను సరిదిద్దుకొని సన్మార్గంపైకి రావాలి. పండుగ రోజు తప్పులకు క్షమాపణ కోరుకునే రోజు. ఇకముందు తప్పులు చేయబోమని, సత్యమార్గంపై స్థిరంగా ఉంటామని దీక్ష వహించాల్సిన రోజు. కాబట్టి ఈనాటి ప్రార్ధన దైవం మనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేదై ఉండాలి. పండుగ శుభ సందర్భంగా ఈవిధంగా మనం సంకల్పం చేసుకుంటే అదే నిజమైన పండుగ అవుతుంది. మానవ జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసే శుభదినం అవుతుంది. మానవుల్లో ఇలాంటి విలువలను, సుగుణాలను జనింపజేసే ఉపవాస వ్రతాన్ని పరాత్పరుడైన దైవం వారికి అనుగ్రహించినందుకు, వాటిని వారు నెలరోజులూ మనోవాక్కాయ కర్మల ద్వారా త్రికరణశుద్ధిగా పాటించగలిగినందుకు సంతోష సంబరాల్లో తేలిపోతూ కృతజ్ఞతా పూర్వకంగా భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకుంటారు. పండుగకంటే ముందు ఫిత్రాలు చెల్లిస్తారు. దీనివల్ల పేదసాదలుకూడా కొత్తబట్టలో, పండుగ సామగ్రో కొనుక్కునే అవకాశం కలుగుతుంది. ముస్లిములు, ముస్లిమేతరులు అన్నబేధభావం లేకుండా సమాజంలోని పేదసాదలపట్ల సంపన్నులు తమ బాధ్యతను గుర్తెరిగి మసలుకోవలసిన అవసరాన్ని రమజాన్ గుర్తుచేస్తుంది. అనవసర భోగవిలాసాలకు తమ ధనం వృధా చేయకుండా అగత్యపరులను ఆదుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతుంది. ఉపవాసం పాటించడంవల్ల పేదవాళ్ళ ఆకలిబాధలు అర్ధమవుతాయి. సంపన్నులకు, ముప్పూటలా సుష్టుగా తినేవారికి నిరుపేదల ఆకలికేకలు వినబడవు. అలాంటి వారు గనక ఉపవాసం పాటించినట్లయితే ఆకలిబాధ ఎలా ఉంటుందో వారికీ తెలుస్తుంది. తద్వారా పేదసాదలను ఆదుకోవడం, వారికి పట్టెడన్నం పెట్టడం ఎంతగొప్ప పుణ్యకార్యమో వారు అనుభవ పూర్వకంగా తెలుసుకోగలుగుతారు. ఈవిధంగా రమజాన్ నెల ఆరంభంనుండి అంతంవరకు ఒక క్రమపద్ధతిలో ధర్మం చూపిన బాటలో నడుస్తూ, దైవప్రసన్నత, పుణ్యఫలాపేక్షతో ఈనెలను గడిపినవారు ధన్యులు. నిజానికి ఇలాంటివారే పండుగ శుభకామనలకు అర్హులు. ఈద్ రోజు ముస్లిములందరూ నమాజ్ ముగించుకొని పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. పండుగకు ప్రత్యేకంగా తయారుచేసిన సేమియా పాయసాన్ని మిత్రులందరికీ ఆప్యాయంగా రుచిచూపించి తమ ఆనందాన్ని వారితో పంచుకుంటారు.'ఈద్ ముబారక్ 'అంటూశుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆత్మీయంగా ఆలింగనాలు చేసుకుంటారు. ఈవిధంగా ఈదుల్ ఫిత్ర్ పర్వదినం మనిషిని ఒక ఉన్నత మానవీయ విలువలు కలవాడుగా తీర్చిదిద్ది, నమాజంలో శాంతి, సమానత్వం, సామరస్యం, సోదరభావాలకు పునాది వేస్తుంది.



ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్

సమతా మమతలు బోధిస్తుంది. ప్రేమ తత్వాన్ని ప్రోదిచేస్తుంది. ఇదే ఈదుల్ ఫిత్ర్ / రమజాన్ పర్వదిన పరమార్ధం.

# పంచాంగం ప్రాధాన్యత

"కాల సృజతి భూతాని, కాలస్సంహరతే ప్రజా: కాలము చరాచర సృష్టికి, సృష్టి అంతానికి మూలాధారం. అందుకే కాలాన్ని దైవంగా భావిస్తారు. అలాంటి కాలాన్ని గురించి తెలుసుకు నేందుకు ఉపయోగపడే సాధనమే పంచాంగము. పంచాంగము అనగా పంచంఅంగము. కాలము యొక్క ప్రధాన అంగాలైన, విభాగాలైన తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము అనే అయిదు అంగముల గురించి తెలుపుతుంది, కనుకనే పంచాంగము అని నమాంకితయైంది. మనం ప్రస్తుతం వాడుతున్న క్యాలెండర్ తేదీలు, మాసాలు, సంవత్సరాలను సూచిస్తుంది. ఋగ్వేదంలో నక్షత్ర ప్రస్తావన ఉంది. పంచాంగం గ్రహ గణితానికి మూలమైన, సూర్య సిద్ధాంతం 10వ శతాబ్దంకు ముందు పేర్కొన బడింది. విక్రమ శకాన్ని ఉత్తర, పశ్చిమ భారతావనిలో, నేపాల్ లో అనుసరిస్తారు. అలాగే శాలి వాహన శకమును దక్షిణ భారత దేశంలో, మహారాష్ట్ర, గోవా, ప్రాంతాలలో ఆచరిస్తారు. పూర్ణిమతో మొదలయ్యే నెలను పూర్ణిమాంత మాసమని, అమావాస్యతో పూర్తయ్యే మాసాన్ని అమాంత మాసమని అంటారు. మన దేశంలో అధిక ప్రదేశాలలో పూర్ణిమాంత మాసం వాడుకలో ఉంది. మనం అనుసరిస్తున్న కాలం ఆరు భాగాలుగా విభజితమైంది. సంవత్సరం, ఆయనము, ఋతువు, మాసము, పక్షం, దినం. ఇక వివిధ సంవత్సరాలను పరిశీలిస్తే....(1). చంద్రుని గమనం ఆధారంగా చైత్ర శుక్ల పాడ్యమి మొదలుకొని ఫాల్గుణ కృష్ణ అమావాస్య వరకు గల కాలాన్ని చాంద్రమాన సంవత్సరం అంటారు. (2). సూర్యుడు మేష రాశిలో ప్రవేశించి మీన రాశి వరకు సంచరించే కాల ప్రమాణాన్ని సౌరమాన సంవత్సరం అంటారు. (3). 30 రోజులకు ఒక నెల చొప్పున 360 రోజులతో పన్నెండు మాసాలు కలిగి ఉండేది సావన మాస సంవత్సరం. (4). అశ్విని నుండి రేవతి వరకు కలిగిన, నక్షత్రాల మీదుగా చంద్రుడు సంచారం చేసే కాలాన్ని ఒక నెలగా, ఇలా పన్నెండు నెలలు అంటే 324 రోజులు కలిగిన కాలం నాక్షత్ర మాన సంవత్సరం.(5). గురువు ఒక రాశిలో ప్రవేశించి ఆ రాశిలో ఉండే కాలానుగుణ్యాన్ని బార్హస్పత్యమాన సంవత్సరం అంటారు. ఇక ఆయనాల విషయానికి వస్తే, ప్రతి సంవత్సరం ఉత్తర, దక్షిణాయనాలు రెండు ఉంటాయి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన దినం నుండి కర్కాటకం లో ప్రవేశించే వరకు ఉత్తరాయణం, తిరిగి మకరంలో ప్రవేశించే వరకు దక్షిణాయనం. ప్రతి రెండు మాసాలకు కలిపి ఒక ఋతువు. సంవత్సరానికి ఆరు ఋతువులు. చాంద్ర మానం ప్రకారం శుద్ధ పాడ్యమి నుండి అమావాస్య వరకు ఒక మాసం. అవి సంవత్సరానికి పన్నెండు ఉంటాయి. మాసానికి శుక్ల, కృష్ణ రెండుపక్షాలు. దినం అనగా సూర్యోదయం నుండి మొదలై తిరిగి సూర్యోదయంతో ముగిసేది. గ్రహాల పేర్లు ఆధారంగా దినాలకు పేర్ల నిర్ణయాలు జరిగాయి. గణనకు సంబంధించి, అవసరమైన సిద్ధాంత భాగం, ఖగోళ విజ్ఞానం పై ఆధారపడి ఉంటుంది. ఇదే పంచాంగ గణనకు మూలాధారం. గణనకు సంబంధించిన అంశాలను వివరించేవి సిద్ధాంత గ్రంథాలు. సూర్య: పితామహో వ్యాస: వసిష్ఠోత్రి పరాశర: కాశ్యపో నారదో గర్గ: మరీచిర్మనురంగిరా: లోమశ: పౌలిశశ్చైవ చ్యవనో యవనో భృగు: శైనకోష్టాదశ హ్యేతే జ్యోతిష శాస్త్ర ప్రవర్తకా: అని మన ప్రాచీన జ్యోతిష సిద్ధాంత కారుల గురించి శ్లోకాధారం. తర్వాతి కాలంలో, భాస్కరాచార్యుడు, వరాహమిహిరుడు, బ్రహ్మ గుప్తుడు, ఆర్యభట్టు తదితర సిద్ధాంత గ్రంథ కర్తలు ఎందరో ఉన్నారు. వరాహ మిహిరుడు తదితరులు పంచాంగ రూపంలో రాయడానికి అవసరమైన, విధానాలను రూపొందించారు. వాటిని తంత్ర గ్రంథాలు అంటారు. గణేశ దైవజ్ఞాది పండితులు కరణ గ్రంథాలను రచించారు. పంచాంగ గణన సులభం చేశారు. ప్రస్తుత కాలంలో, గ్రహలాఘవం, గణకానందం, నర కంఠీరవం, తిథి రత్నావళి, తిథి చంద్రిక తదితరాలు అందుబాటులో ఉన్నాయి.

మానవుడు దైనందిన జీవితంలో ఎన్నో రకాల పనులు చేస్తూ ఉంటాడు. అవి ఎలాంటి ఆటంకాలు లేకుండా, సత్ఫలితాలు పొందడానికి, విజయవంతంగా పూర్తి కావడానికి ఉచిత సమయంలో, ప్రారంభించడం అవసరం. కాల ప్రవాహంలో ఎలాంటి సమయం, సదరు వ్యక్తికి అనుకూల లేదా వ్యతిరేక ఫలితాలను ఇస్తుందో, తెలుసు కోడానికి పంచాంగం ఉపయుక్తమవుతుంది. ప్రధానంగా భారత దేశంలో, ప్రతి శుభ, అశుభ కార్యక్రమానికి పంచాంగం ద్వారా ముహూర్తాన్ని లెక్కించి, దానిని ఆచరించడం అనాదిగా వస్తున్న ఆచరణ. పంచాంగాన్ని విశ్వసించే మానవుడు, జన్మించింది మొదలు మరణించే వరకు, ప్రతి కార్యక్రమంలో పంచాంగాన్ని అనుసరిస్తున్నాడు. ఒకనాడు యజ్ఞ, యాగాది క్రతువులకు, సాంప్రదాయ సత్కర్మలకు ముహూర్తాలు నిర్ణయిం ప బడగా, నేడు బారసాల, కేశఖండనం, వివాహం, నామకరణం,గృహాది నిర్మాణ ప్రారంభాలు, ప్రవేశాలు, వ్రతాలు, పూజలు, ఒక్కటేమిటి అన్నింటికీ, హైందవ జీవన విధానంలో పంచాంగానికి విడదీయలేని, సంబంధం అనుబంధం ఉంది.

# ఏడాది పర్వాలకు ఆది పండుగ ఉగాది



ఏడాది పండుగ, ఉగాది పండుగ అనే దేశ్య నామాలతో వ్యవహరింపబడే సంవత్సరాది పర్వము, ఏటా రానున్న ఎన్నతగిన ఏభై పైచిలుకు పండుగలలో మొదటిది. తెలుగువారు తమ సంవ త్సరాదిని చాంద్రమాన గణనాధారంగా చైత్ర శుక్ల ప్రతిపదతో ప్రారంభించడం సనాతన ఆచారం. చైత్ర శుక్ల పాడ్యమి సంవత్సరాది అని బ్రహ్మపురాణం కంఠోక్తిగా చెపుతున్నది. అలాగే ఈదినం నుండి సృష్టి ప్రారంభింపబడి, ఆయా దేవతలకు సంబంధిత పనులను బ్రహ్మ అప్పగించినట్లు పురాణ కథనం. శాలివాహన శకానికి మొదటి దినం చైత్ర శుక్లపక్ష పాడ్యమిగా భావించబడు తున్నది. వనవాసానంతరం శ్రీరాముడు సీతా, లక్ష్మణ సహి తంగా అయోధ్యకు ఈనాడే తిరుగు ప్రయాణమై నట్లు పురాణ లిఖితం. వసంత కాలారంభ దినాలలో చైత్ర శుద్ధ పాడ్యమి నాడు సంవత్సరాది పర్వం జరిపే ఆచారం ఆర్యుల్లో అతి ప్రాచీన కాలం నుండి ఉన్నది. పార్సీలు ఉగాదిని "నౌరోజ్" అంటారు. నౌరోజ్ అనగా కొత్తదినం. ఉగాది పర్వా చరణ విధానాలను నూతన సంవత్సర కీర్తనాద్యా రంభం, ప్రతి గృహ ధ్వజారోహణం, నింబ వ్రతాశనం, సంవత్సరాది శ్రవణం, నవరాత్రి ఆరంభమని ధర్మసింధువు స్పష్టం చేస్తున్నది. ప్రతిగృహ ధ్వజారోహణం, అబ్దాది తైలాభ్యంగం, నవవస్త్రాభరణ ధారణం, ఛత్రచామరాది స్వీకారం, ఉమామహేశ్వర పూజ, దమనేన బ్రహ్మపూజనం, సర్వాపచ్ఛాంతికర మహాశాంతి, నింబ కుసుమ భక్షణం, పంచాంగ పూజ, శ్రవణం, ప్రపాదాన ప్రారంభం, రాజదర్శనం వాసంత నవరాత్రి ప్రారంభం...పది విధాయక కృత్యాలుగా చెప్పబడినాయి.

వసంత నవరాత్రుల ప్రారంభం

చైత్ర వైశాఖమాసాలు వసంత రుతువుకాగా, చైత్రమాస తొలిరోజు ఉగాదితో వసంతరుతు ఆరంభం కాగలదు. చైత్రానికి మధుమాసమని, వసంతమాసమని పేరు. "మధుశ్చ మాధవశ్చ వాసంతి కావృత్" అనే యజుర్వేద వాక్యాన్ని బట్టి వేదకాలంలో చైత్రానికి మధుమాసమని పేరున్నట్లు తెలుస్తున్నది. రుతురాజైన వసంతునికి స్వాగతోప చారాలు చేయడానికి తొమ్మిది రోజులను నిర్దేశిం చారు. ఉగాదినాడు కలశ స్థాపన చేసి, నవరాత్ర పూజ చేస్తే అపమృత్యు భయముండదని ధర్మ సింధు వివరిస్తున్నది.

వాత్సాయన కామ సూత్రాలలో ఈ ఉత్సవం ''సువ సంతక''మని, "మదనోత్సవ"మని పేర్కొనబడింది. రుతురాజైన వసంతుని పూజిస్తే కాలాత్మకుడైన పరమ శివుడు ప్రసన్నుడు కాగలడని భావన. వసం తోత్సవాలు తెలుగు నేలపై గొప్పగా జరిగేవి. ఉత్సవ సందర్భంగా రాజ దర్బారుల్లో ప్రతిదినం నృత్యాలు, నాట్యాలు పాట కచ్చేరీలు, పండిత గోష్టులు, శాస్త్ర విచారణలు, నాటక ప్రదర్శనలు జరిగేవి. సంగీతం ప్రధానంగా ఉండేది. ఆకాలాన ఉప యుక్తమైన వసంత రాగమును మేళకర్తలు ప్రత్యేకంగా కూర్చారు. రెడ్డిరాజుల, విజయనగర రాజుల కాలంలో ఉద్యానవనాల్లో మామిడి చెట్టుకింద మంటపం, దానిపై కలశం నెలకొల్పి పూజాపీఠంపై వసంతుని, రతీ మన్మధులను, లక్ష్మీ నారాయణులను, గౌరీ శంకరులను, శచీ పురంధరులను నెల కొల్పి, మంగళ వాద్యాల, వారాంగనల నృత్యాలు పన్నీరు, వసంతం చల్లుకోవడం, విద్యా వినోదాలు, క్రీడా ప్రదర్శనలు జరిగేవి. ప్రభువు హయారూఢుడై ఊరేగి వచ్చి, ఉద్యానవనంలో మంటపం వద్ద దేవతలను పూజించేవాడు. మంగళ వాద్యాలు, వారాంగనల నృత్యాలు, పన్నీరు, వసంతం చల్లుకోవడాలు, విద్యా వినోదాలు, వినోద క్రీడలు జరిగేవి.

ఏరువాక ప్రారంభం

ఉగాదినాడు కొన్ని ప్రాంతాలలో ఏరువాక సాగడం ఆచారం. ఎద్దులను కట్టి దున్నుటకు సిద్ధపరిచిన నాగలిని "ఏరువాక" అంటారు. రైతులు ఉగాది నాడు తలంటి పోసుకుని, బొట్టు పెట్టుకుని, కొత్తబట్టలు వేసుకుని, నాగలికి పాత తాళ్ళు తీసి, పసుపురాచిన కొత్తవి కట్టి, నాగలికి, కాడికి రావి మండలు కట్టి, ఎడ్లకు పసుపురాసి, కుంకుమ పెట్టి పూజించి, కొబ్బరికాయ కొట్టడం సాంప్రదాయాచరణ. ఉగాది నాడు కారణాంతరాల వల్ల ఏరువాక సాగకపోతే మంచిరోజుతో ప్రారంభించ బడాలి. ఏరువాక సాగ నిదే కొత్త ఏడు ఎడ్లచేత వ్యవసాయ పనులు చేయించరు.

తెలంగాణలో కొన్ని ప్రాంతాలలో ఈనాటి సాయంత్రం ఊరిలోని బండ్లను అలంకరించి మంచి ఎడ్లను పూన్చి కొంతదూరం ఊరేగిస్తారు. చైత్ర శుద్ధ పాడ్యమినాడు విద్యా, పౌరుష, ప్రతిపత్ తిలక, ధనావ్యాప్తి, సర్వాప్తి, చతుర్యాగ, చతుర్మూర్తి దేవమూర్తి, నదీ, లోక, శైల, సముద్ర, ద్వీప, సప్త మూర్తి, సప్తసాగర మున్నగు వ్రతాలను అచరించా లని చతుర్వర్ణ చింతామణిలో పేర్కొనబడింది.

ఉగాది పచ్చడి

"యద్వర్షాదా నింబసుమం, శర్కరామ్ల ఘృతై ర్యుతమ్, భక్షితం పూర్వయామేస్యా, తద్వర్షం సౌఖ్యదాయకమ్". అని పెద్దల ఉవాచ. ఉగాది నాడు ఆ ఏటి వేపపువ్వు, చక్కెర (లేదా కొత్తబెల్లం), చింత పండు, నెయ్యి కలిపి చేసే పచ్చడిని మొదటి జాము నందే తింటే ఆ వత్సరమంతా సుఖంగా జరుగు తుందని విశ్వాసం. వేపపువ్వు ప్రధాన ద్రవ్యంగా చేసే పచ్చడి గొప్ప ఔషధంగా భావించ బడుతుంది.

# భద్రాద్రి రామయ్య బ్రహ్మోత్సవాలకు సర్వం సన్నద్ధం

అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుమల తర్వాత రాష్ట్రంలో ఆరు పెద్ద దేవాలయాలు ఉండేవి... అవి దేవాదాయ శాఖచే 6ఏ టెంపుల్స్ గా గుర్తింపు పొందాయి. శ్రీశైలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయ వాడ కనక దుర్గమ్మ, భద్రాచలం, వేములవాడ దేవాలయాలను 6ఏ టెంపుల్స్ అని పిలిచే వారు. 6ఏ అంటే ఆరు ఏ గ్రేడ్ టెంపుల్స్ అని అర్థం. రాష్ట్ర విభజన తర్వాత ఈ ఆరు ఏ గ్రేడ్ టెంపుల్స్ లో వేములవాడ, భద్రాచలం తెలంగాణ లోకి రావడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, భద్రాచలం మండలం లోని రెవెన్యూ గ్రామం భద్రాచలం. ఇక్కడ భక్త రామదాసు నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము కలిగిన గోదావరి నది దక్షిణ తీర పుణ్యక్షేత్రం. దీనిని భద్రాద్రి, శ్రీరామ దివ్యక్షేత్రం అనే పేర్లుతో కూడా పిలుస్తారు. పూర్వపు జిల్లా కేంద్రమైన ఖమ్మం పట్టణానికి 105 కి.మీ.ల దూరంలో ఉంది.పూర్వం భద్రుడు అను భక్తుడు శ్రీ రాముడుకి తపస్సు చేసి, తను ఒక కొండగా మారి తనపై శ్రీ రాముడు వెలసే విధంగా వరం పొందాడని అంటారు. ఆ కొండకు భద్రుడు పేరు మీద భద్రగిరి అని తరువాతి కాలంలో ఆ పట్టణానికి భద్రాచలం (భద్ర ం అచలం) అని పేరు స్థిరపడింది.గోల్కొండ నవాబు అబుల్ హసన్ తానీషా పాలనా కాలంలో భద్రాచల ప్రాంతానికి తహశీల్దారుగా కంచెర్ల గోపన్న పని చేసే వాడు. ఇక్కడికి సమీపంలోని నేలకొండపల్లి గ్రామానికి చెందిన గోపన్న శ్రీరామ భక్తుడు. తాను ప్రజల నుండి వసూలు చేసిన పన్ను (6 లక్షల రూపాయలు) సొమ్మును ప్రభుత్వా నికి జమ చెయ్యకుండా,1645 – 1680 మధ్య కాలంలో భద్రగిరిపై శ్రీ రాముడు వెలసిన ప్రదేశ మందు రామాలయాన్ని నిర్మించాడు. సీతా రామచంద్ర స్వాములకు రకరకాల నగలు – చింతాకు పతకం, పచ్చల పతకం మొదలైనవి చేయించాడు.ఆ సొమ్ము విషయమై తానీషా గోపన్నను గోల్కొండ కోటలో బంధించగా, ఆ చెరసాల నుండి తనను విముక్తి చెయ్యమని రాముణ్ణి గోపన్న ప్రార్థించాడు. ఆ సందర్భంలో రామునిపై రచించి, పాడిన పాటలే రామదాసు కీర్తనలుగా ప్రసిద్ధి చెందాయి. గోపన్న కీర్తనలకు తన్మయత్వం చెందిన రాముడు, దేవాలయ నిర్మాణానికి ఉపయోగిం చిన ప్రభుత్వ సొమ్మును తానీషాకు చెల్లించి, గోపన్నకు చెరసాల నుండి విముక్తి ప్రసాదించాడని ఐతిహ్యం. అలా కంచెర్ల గోపన్నకు రామదాసు అనే పేరు వచ్చింది.దేవాలయ మందు సీతా, లక్ష్మణ, హనుమంత సమేతంగా శ్రీరామ చంద్రుడు ఇక్కడ అత్మారాముని రూపంలో కొలువు తీరి ఉన్నాడు. సీత, రాముని తొడపై కూర్చొని ఉన్నట్లు ఇక్కడి విగ్రహాలు చెక్కబడి ఉన్నాయి. మరే దేవస్థానంలోనూ లేని ప్రత్యేకత ఇది. ప్రతి సంవత్సరం శ్రీరామ నవమికి వైభవంగా జరిగే సీతారామ కళ్యాణ ఉత్సవానికి అశేష ప్రజానీకం వస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కళ్యాణోత్స వానికి ముత్యపు తలంబ్రాలు, పట్టు వస్త్రాలు పంపించడం సాంప్రదాయం. ఇక్కడ శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరుగుతుంది. రామ దాసు చేయించిన వివిధరకాల నగలు దేవస్థానపు ప్రదర్శన శాలలో ప్రదర్శనకు ఉంచారు. భద్రాచలం లోని శ్రీరాముడిని వైకుంఠ రాముడు అని అంటారు. ఇక్కడి రాముడు వైకుంఠమునకు వెళ్ళిన తరువాత మరల భూమి మీదకి వచ్చి, తన భక్తుడైన భద్రుడి కోరిక తీర్చి భద్ర పర్వతంపై నిలిచాడు.భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి కల్యాణ బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం నుండి చైత్ర శుద్ధ పూర్ణిమ శనివారం వరకు 30-03-2025 నుండి 12-04-2025 వరకు వసంత పక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామ నవమీ తిరుకళ్యాణ బ్రహ్మోత్సవములు నిర్వహించనున్నారు.బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఇప్పటికే భద్రాచలం పట్టణాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఇప్పటికే అధికారులు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వేడుకల నిర్వహణపై పలుమార్లు దేవస్థాన ఈవో రమాదేవి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లలో తలమునకలయ్యారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది 'ఉగాది' పండుగ సందర్భంగా ఉదయం ఉగాది ప్రసాద వితరణ ఉ.9-00 నుండి ఉత్సవారంభం – ఋత్విక్ వరణం, రక్షాబంధనం, స్నపన తిరుమంజనం, సా. మృత్సం గ్రహణము, తిరువీధి సేవ (కల్పవృక్ష వాహనం) నూతన పంచాంగ శ్రవణము అంకురార్పణమ్ తో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

12-04-2025న ఉ. చక్రతీర్థం, సా.గం.6.00లకు పూర్ణాహుతి, శేషవాహన సేవ, ధ్వజావరోహణము, దేవతోద్వాసనము, ద్వాదశ ప్రదక్షిణలు, ద్వాదశారాధనలు, శ్రీ పుష్పయాగం బ్రహ్మోత్సవముల సమాప్తి జరుగనుంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and register.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్

BA.L.L.B., M.C.J.

వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 | సంచిక:73 | హైదరాబాద్ | ఆదివారం, మార్చి 30, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



# ఆశావాహుల ఎదురుచూపు!

- మంత్రివర్గ విస్తరణ... పలు శాఖల్లో మార్పులు
- రోజురోజుకు రసవత్తరంగా రాజకీయాలు
- మంత్రిత్వ శాఖల భర్తీకి ఏఐసీసీ పచ్చజెండా ఊపినట్లు ప్రచారమైతే జరుగుతోంది
- ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో ఆసక్తి
- విస్తరణ ఎప్పుడు జరిగినా తమ శాఖలను మార్చాలని సిట్టింగ్ మంత్రులు అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారన్న ప్రచారం
- మరోవైపు పనితీరు ఆధారంగా కొందరు మంత్రుల పోర్టుపోలియోలు మారుస్తారని సమాచారం
- 18 మంది సభ్యులు ఉండాల్సిన తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఆరు బెర్తులు ఖాళీ



హైదరాబాద్

తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. అయితే మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ అంతు పట్టడం లేదంటున్నారు. మంత్రిత్వ శాఖల భర్తీకి ఏఐసీసీ పచ్చజెండా ఊపినట్లు ప్రచారమైతే జరుగుతోంది. అయితే విస్తరణ ఎప్పుడు జరిగినా తమ శాఖలను మార్చాలని సిట్టింగ్ మంత్రులు అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారన్న ప్రచారం ఆసక్తి కరంగా మారింది. మరోవైపు పనితీరు ఆధారంగా కొందరు మంత్రుల పోర్టుపోలియోలు మారుస్తారంటున్నారు. తెలంగాణ కేబినెట్లో మిగతా 10లో



## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు

- ప్రధానికి రాహుల్ లేఖ
- పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదు
- ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు

# రహదారుల అభివృద్ధికి స్పెషల్ ఫోకస్

- ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు....
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు విస్తరణ, నూతన రోడ్లు నిర్మించాలి..
- హెచ్‌ఆర్‌డీసీఎల్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అను సంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్‌ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం మిగతా 10లో



## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం

- హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌తో భట్టి విక్రమార్క సమావేశం
- తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోందన్న భట్టివిక్రమార్క
- తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు విద్యుత్ అందించే అవకాశముంటుందని వెల్లడి

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భద్రత పెంపునకు కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సఖుతో సిమ్లాలో సమావేశమైన ఆయన, విద్యుత్ ఒప్పందంపై చర్చించారు. ఈ సందర్భంగా మిగతా 10లో



**పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు ఉగాది శుభాకాంక్షలు**

**సెలవు**

ఉగాది సందర్భంగా కార్యాలయానికి ఆదివారం సెలవు. కావున సోమవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం.

## భారీ ఎన్‌కౌంటర్..

- 20 మంది మావోయిస్టుల మృతి
- గోగుండ అటవీ ప్రాంతంలో కూంబింగ్
- కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం
- ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనం
- కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం



# ఉగాది నుంచి సన్నబియ్యం



- సన్నబియ్యం పంపిణీపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం
- తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని
- రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట

సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేపటి నుంచి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల మిగతా 10లో


## ఉప్పలపాటి సుబ్బయ్య కు ఘన నివాళులు అర్పించిన మట్టా



సత్తుపల్లి మార్చ్ 29 (వుదయం ప్రతినిధి) వేంసూరు మండలం దుళ్ళకొత్తూరు గ్రామం లో ఉప్పలపాటి సుబ్బయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. కార్యక్రమంలో నాయకులు ఉప్పలపాటి కృష్ణయ్య చల్లగుళ్ళ నరసింహారావు వెల్ది జగన్ మోహన్ రావు గొర్ల సంజీవ రెడ్డి పుచ్చకాయల సోమిరెడ్డికార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉగాది రోజున ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు వెలుగాలి!

**– రాష్ట్ర టిపిసిసి లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్**



హనుమకొండ, మార్చి 29(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రజలకు కొత్త సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర టిపిసిసి లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని రాష్ట్ర టీపిసిసి లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్ ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి మార్చి 29(వుదయం ప్రతినిధి)జిల్లా ప్రజలందరికీ ఉగాది పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉగాది తెలుగు ప్రజల సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప పండుగ అని, కొత్త ఆశలతో, నూతన ఉత్సాహంతో నిండిన విశేషమైన రోజు అని పేర్కొన్నారు.

జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో, శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించాలని, తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచిస్తూ, ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

## పేదవారి ఆకలి తీర్చే సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



కోదాడ టౌన్ మార్చి 29(వుదయం) ఉగాది పర్వదినాన పేదల ఆకలి తీర్చే సన్నబియ్యం పంపిణి కార్యక్రమానికి కోదాడ నుండి వేలాదిగా తరలివచ్చి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై కోదాడలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజూర్ నగర్ నుండి రాష్ట్ర ప్రజలకి సన్నబియ్యం పంపిణి అందించటం చాలా సంతోషం అని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌర సరఫరాల శాఖ కి మంత్రిగా బాధ్యత వహించటంతో ఆయన ఆహ్వానం మేరకు ఉగాది రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ వస్తున్నందున ఎక్కువ మొత్తంలో కార్యకర్తలు హాజరై ముఖ్యమంత్రికి స్వాగతం పలకాలని తెలిపారు. ఉదయం ఉగాది పండుగ కుటుంబ సభ్యులతో జరుపుకొని సాయంత్రానికి కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి సభకి హాజరు కావాలని, ముఖ్యంగా మహిళల పేరు మీదనే సన్నబియ్యం పంపిణి చేయటం జరుగుతుంది కాబట్టి మా మహాలక్ష్మి లు ఎక్కువ హాజరు కావాలని వారికోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, పి సి సి డెలిగేట్ మెంబర్ లక్ష్మీనారాయణ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు,

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి



జయశంకర్ భూపాలపల్లి మార్చి 29(వుదయం ప్రతినిధి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సల్ల తిరుపతయ్య అన్నారు శనివారం మహాదేవపూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశలో సంఘ అధ్యక్షులు సభ యందు సంఘం గత సంవత్సరం సాధించిన అభివృద్ధి మరియు కొత్తగా చేయబోవు అభివృద్ధి కార్యక్రమాలపై సంఘం కార్యవర్గ సభ్యులు సంఘం సభ్యులు చర్చించారు అదేక్రమంలో సంఘం ఆధ్వర్యంలో ఎల్ పి జి, డీలర్ సిప్, సూపర్ మార్కెట్,ఇఫ్కో డీలర్ సిప్,ఎఫ్, పి, ఓ,జనరిక్ మెడికల్ షాప్, లు ఏర్పాటు చేయుటకు సమావేశంలో చర్చించి తీర్మానం చేశారు ఈ సందర్భంగా చైర్మన్ సల్ల తిరుపతి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం అధికారులతో పాటు కార్యవర్గ సభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు రైతుల పక్షాన సంఘం పనిచేస్తుందని రైతులకు అన్ని విధాలుగా వ్యవసాయ సహకార సంఘం ఉపయోగపడుతుందని అన్నారు రాబోయే రోజుల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతన వ్యాపారాలు మొదలుపెట్టి యువత కు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో, జిల్లా సహకార శాఖ జూనియర్ ఇన్స్పెక్టర్ ఎల్లయ్య,సంఘ సెక్రెటరీ కుమ్మరి రాజబాబు, మహాదేవపూర్ ఏ ఓ,సుప్రజ,సంఘం మాజీ అధ్యక్షుడు వామన రావు,తోపాటు నాయకులు కోట రాజబాబు, కటకం అశోక్, కోట నమ్మయ్య. పెండ్యాల నరసింహస్వామి ప్రభాకర్ సంఘ కార్యాలయ సిబ్బంది, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





జయశంకర్ భూపాలపల్లి మార్చి 29(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో ప్రాధ్యాన్నిస్తున్నట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 57,800 ప్రభుత్వ ఉద్యోగాలు పోస్టులు నియామకం చేసామని వారిలో దాదాపు 40 శాతం మంది వరకు మహిళలు ఉన్నారని తెలిపారు. త్వరలో 14,800 అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గత నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయినప్పటికీ ఈనెలాఖరు వరకు నిర్వహించుకునేలా అవకాశం కల్పించినట్టు తెలిపారు. డ్వాక్రా సభ్యులకు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కనున్న స్థలములో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక పార్కు, బ్రిక్స్, రైస్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటులో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. రాణి రుద్రమ, సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రజల మన్ననలు పొందుతున్నారని అభినందించారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నామని, నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో రోల్ మోడల్ నిలుపనున్నట్లు తెలిపారు. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పనిచేస్తున్నానని, నిజాయితీ పరులైన అధికారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని అన్నారు. ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి ద్వారా కుటుంబం ఆర్థికాభివృద్ధి. జరుగుతుందని, తద్వారా తమ విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలను అందిస్తుందని అన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న 'అమ్మ పాలన' ద్వారా బాలల బలవృద్ధికి కృషి జరుగుతోందని అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, "సృష్టికర్త అమ్మ అయితే, సృష్టించినదీ అమ్మే" అని, మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. బాలికల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, కొన్ని చోట్ల అమ్మాయి తెలియగానే గర్భంలోనే చంపేస్తున్న పరిస్థితి ఉందని, ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరమని, మార్పు కోసం 'బేటీ బచావో, బేటీ పడావో' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు అంగన్వాడీ సిబ్బంది కోలాటం, నృత్య ప్రదర్శనతో స్వాగతం పలికారు. అంగన్ వాడి సిబ్బంది ప్రదర్శించిన కోలాటం, నృత్య ప్రదర్శన ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది.

అనంతరం జిల్లా అధికారులను, అంగన్వాడీ సిబ్బందిని మెమెంటో శాలువా ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా మహిళా శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ అధికారి మల్లీశ్వరి, బీసీ, ఎస్సీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారులు శైలజ, సునీత, కుసుమకుమారి, ఆర్డిఓ రవి, మహదేవపూర్ సిడిపిఓ రాధిక, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎప్రిల్ 05 న గుమ్మడి నరసయ్యకు

**చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవన సాఫల్య పురస్కారం**

**కరపత్రం ఆవిష్కరణ**



నాగర్ కర్నూల్ మార్చి 29(వుదయం ప్రతినిధి) ఆదివాసి హక్కుల పోరాట యోధుడు ఇల్లెందు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యకు చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవన సాఫల్య పురస్కారం 2025 ఇస్తున్నట్లు సి భాస్కరరావు తెలిపారు శనివారం నాడు జిల్లా కేంద్రంలోని సి.ఎన్ .ఆర్.హైస్కూల్ లో పురస్కారం సభ కరపత్రం ఆవిష్కరించారు.ఏప్రిల్ 5 శనివారం ఉదయం 10గంటలకు తిరుమల పంక్షన్ హాల్ లో జరిగేఈ సభకు ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి తదితరులు హజరవుతారని తెలిపారు. ప్రతి ఏటా ఈ పురస్కారం ఏప్రిల్ నెలలో ఇస్తున్నామని గతంలో దుశర్ల సత్యనారాయణ, నాళేశ్వరం శంకరం, కమ్యూనిస్టు రంగమ్మ నాగవరం బాల్ రాంకు అందజేశామని, ఆదివాసీల హక్కుల కోసం పంటల గిట్టుబాటు ధరలు కూలీ రేట్లు,నిరంతరం రైతు సమస్యలపై నిరంతరం పోరాడిన ఉద్యమ నాయకుడు ఐదుసార్లు ఖమ్మం జిల్లా ఇల్లెందు శాసనసభ్యునిగా ఎన్నికై నేటికీ సాధారణ జీవితం గడుపుతున్న మన కాలపు యోధుడు ప్రజా నాయకుడు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యకు చింతలలపల్లి నిర్మలాదేవి నారాయణ రావు జీవన సాఫల్య పురస్కారం కింద 20000 నగదుతో పాటు శాలువా మెమెంటోతో సత్కరిస్తామని తెలిపారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్,ఎదిరెపల్లి కాశన్న,ముచ్చర్ల దినకర్ కల్వకోలు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. కవులు కళాకారులు బంధుమిత్రులు తప్పక హాజరై సభను జయప్రదం చేయగలరని కోరారు

## జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు ఘనంగా సన్మానం



జయశంకర్ భూపాలపల్లి మార్చి 29(వుదయం ప్రతినిధి) జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను ఘనంగా సన్మానించిన భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ లో పాల్గొన్న జిల్లాకు చెందిన ఫిజికల్ డైరెక్టర్స్ విజయలక్ష్మి, సి హెచ్ ఆనంద్, అదేవిధంగా జాతీయ స్థాయి సైక్లింగ్ కోచ్ గా ఎంపికై జాతీయ స్థాయి లో కోచింగ్ ఇచ్చిన మమత ఫిజికల్ డైరెక్టర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో మన జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని, క్రీడలువల్ల మానసికంగా దృడంగా తయారవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ రబీ కాలాలకు దిటైనా మొక్కజొన్న విత్తనం నూజివీడు సీడ్స్ వారి "టాలెంట్ -8448





కొత్తగూడ మార్చి 29(వుదయం ప్రతినిధి ): ఖరీఫ్ – రబీ కాలాలకు దిటైనా మొక్కజొన్న విత్తనం "టాలెంట్ -8448 విత్తనమేనని నూజివీడు సీడ్స్ వారి "టాలెంట్ "8448 మొక్క జొన్న వంగడం తోనే రైతులు అధిక లాభాలు పొందుకుంటారని నూజివీడు సీడ్స్ వరంగల్ ఏఎస్ఎం మురళి మోహన్ అన్నారు. శనివారం కొత్తగూడ మండలంలోని బొత్తవాని గూడెం గ్రామంలో కల్తీ సుదర్శన్ అనే రైతు వేసిన నూజివీడు సీడ్స్ వారి నూతన రకం టాలెంట్–8448 మొక్కజొన్న వంగడం పై రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు క్షేత్ర ప్రదర్శనకు విచ్చేసిన వరంగల్ ఎ.ఎస్. ఎం. మురళీమోహన్ మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ వారి టాలెంట్– 8448 అనే నూతన మొక్కజొన్న వంగడంతోనే రైతులు అధిక లాభాలు పొందుతారని. ఈ రకం మొక్కజొన్న ఖరీఫ్, రబీ లో కూడా సాగు చేయవచ్చని అని ఎటువంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా తట్టుకొని నిలబడుతుందని తెలిపారు. ఈ కంకి గింజలు ఎరుపు రంగును కలిగి ఉంటాయని అన్నారు. అదేవిధంగా కంకి కండి చివరి వరకు అధిక గింజలను కలిగి ఉంటుందని, ఈ యొక్క విత్తన రకమును రైతులంతా కూడా సాగు చేయవచ్చునని, నూజివీడు సీడ్స్ వారి టాలెంట్ మొక్కజొన్న విత్తనంతో రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడిని పొందుకుంటారని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా రైతు క్షేత్ర ప్రదర్శన విచ్చేసిన రైతులు టాలెంట్– 8448 విత్తనం పట్ల,ఆసక్తి కనపర్చారు. పొడవాటి లావైనా కంకి, కంకి కండ చివరి వరకు గింజలు,ఎరుపు రంగు తో కూడిన గింజలు, గింజలు అధిక వరుసలు ఉండడంతో దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న ఖరీఫ్ లో యొక్క టాలెంట్ -8448 విత్తన రకాన్ని కచ్చితంగా సాగు చేస్తామని ఈ సందర్భంగా రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎండిఓ ఎస్. క్రాంతి కుమార్, నర్సంపేట ఎండిఓ, ఫరీద్ పాషా వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## తూర్పు కోట పెద్దమ్మ జాతర పనులను పరిశీలించిన ఏసీపీ, కార్పొరేటర్



వరంగల్, తూర్పు కోట : ఉగాది పండుగ సందర్భంగా తూర్పు కోట పెద్దమ్మ గుడి దగ్గర జరుగు జాతర కు సంబందించిన ఏర్పాట్లను స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, సీఐ వెంకటరత్నం తో కలిసి ఏసీపీ నందిరామ్ నాయక్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఎడ్ల బండ్లు, వాహనాలు గుడి చుట్టు తిరుగుటకు ప్రవేశం , బయటకు పోయందుకు వేరువేరుగా దారులు ఉండేలా చూడాలని అందుకు అనుగుణంగా బరికెట్స్ కట్టించాలని ఏసీపీ స్థానిక కార్పొరేటర్ కు సూచించారు. అలాగే పార్కింగ్ కీ ప్రత్యేకంగా పక్కన ఉన్న సాహితీ స్కూల్ లో ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని దూడయ్య, నాయకులు సంగరాబోయిన చందర్, బెడదా వీరన్న, శ్రీనివాస్, రాజమల్లు, కుమార్, కర్ణాకర్ , కిరణ్, ప్రసాద్, ప్రతాప్, రఘు, ఐలయ్య, సాంబయ్య, కుమారస్వామి,శ్యామ్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## నా జీవితంలో ఇలాంటి భూకంపాన్ని చూడలేదు..

బ్యాంకాక్ : తన ఎదురుగా వున్న లైట్ ముందుకు వెనక్కి ఊగుతుండడాన్ని చూసిన వెంటనే హొరనూత్ తిరావత్‌కు ఏదో అనర్ధం జరగబోతోందని అనిపించింది. ఆ వెంటనే భవనం కంపిస్తూ బీటలు వారడాన్ని ఆమె చూసింది. ఇక క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఆమె, ఆమె సహచరులు ఒక్కసారిగా 12 అంతస్తుల భవనం మెట్లపైకి పరుగులు పెట్టారు. 'నా జీవితంలో ఎన్నడూ కూడా ఇంతటి భయంకరమైన భూకంపాన్ని బ్యాంకాక్‌లో చూడలేదు.' అని సెంట్రల్ బ్యాంకాక్‌లో లాయర్‌గా పనిచేస్తున్న తిరావత్ వ్యాఖ్యానించారు. ఇంగ్లండ్ నుండి వచ్చిన టూరిస్ట్ పాల్ విన్సెంట్ ఆ సమయంలో రోడ్డు పక్కన గల బార్‌లో వున్నారు. ఒక్కసారిగా రోడ్లపై జనాలు పరుగులు పెడుతూ భయంతో కేకలు వేస్తూ కనిపించారని ఆయన చెప్పారు. దీంతో తనకు ఒక్కసారిగా భయం వేసిందని వెంటనే బయటకు రాగానే బహుళ అంతస్తుల భవనం ఊగుతుండడం చూశానని, భవనం పై అంతస్తుల గల స్విమ్మింగ్ పూల్ నుండి నీరు కిందకు పడడాన్ని కూడా చూశానని చెప్పారు.

## కసిరెడ్డి కి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

**గిరిజన సంఘం నాయకులు మూడవత్ హరికిషన్ నాయక్**



కల్వకుర్తి మార్చి 29 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి నియోజక వర్గ శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి కి త్వరలో జరిగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పిం చాలని కసిరెడ్డి అభిమాన సంఘం నాయకులు, కాంగ్రెస్ యువ నాయకుడు మాజీ ఎంపిటిసి మూడవత్ హరి కిషన్ నాయక్ రాష్ట్ర ముఖ్య మంత్రి కి జాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి శనివారం ఒక ప్రకట నలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరి కిషన్ నాయక్ మాట్లాడారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి 2 సార్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీగా ఎన్నికై జిల్లా అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. జిల్లాపై పూర్తిస్థాయిలో ఎమ్మె ల్యే కసిరెడ్డికి అవగా హన ఉందని,ఉన్నత చదు వులు చదువు కొని రాజకీయాల్లోకి వచ్చి అభి వృద్దే తన ఏజెండాగా కసిరెడ్డి నారాయణ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది కాలంలోనే కోట్లాది రూపా యల నిధులతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. కసి రెడ్డి నారాయణ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే అన్ని వర్గాలకు చేయూ తనిస్తూ ముందుకు సాగు తారని అన్నారు. ఆయన సేవలు రాష్ట్రానికి అవసరమని అన్నారు

# బ్రిటిష్ నిజాం లను ఎదురించి పోరాడిన గోండ్ వీరుడు "రాంజీ గోండ్"

**ఏప్రిల్ 09 న "రాంజీ గోండ్" 165 వ వర్ధంతి నీ అన్ని ఆదివాసీ గూడలల్లో ఘనంగ నిర్వహించాలి**

**తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్**



కొత్తగూడ మార్చి 29(వుదయం ప్రతినిధి ): ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ"మండల కమిటీ సమావేశం కొత్తగూడ గ్రామ వంచాయతీ ఆవరణం లో నిర్వహించడం జరిగింది. అనంతరం తుడం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ మాట్లడుతూ ఏప్రిల్ 09 న "రాంజీ గోండ్" 165 వ వర్ధంతి నీ ప్రతి ఆదివాసీ గూడెం లో నిర్వహించలని కార్యక్రమం లో దొర పటేల్, గ్రామస్థులు, యువతీ యువకులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పూనెం సందీప్ కూమార్ మాట్లాడుతూ 1857 భారత ప్రథమ స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ ప్రాంతం కూడ భాగమని,.బ్రిటిష్ నిజం నిరంకుశ పాలనలో అందులో ముఖ్యంగ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ ప్రాంతంగా పోరాడిన గోండు వీరుడు "రాంజీ గోండ్"అంతటి పోరాట వీరుడు గురించి చరిత్ర పుటల్లోకి ఎక్కక పోవడం నేటి సమాజానికి తెలియకపోవడం శోచనయమని అన్నారు.మొదటి స్వాతంత్ర సమర యోధుడు గోండ్ పరిపాలనధ్యక్షుడు గొండ్వాన రాజు రాంజీ గోండ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఆదివాసులు, గోండుల హక్కుల కోసం పోరాడిన వీరుడు. రాంజీ గోండ్ నీ ఎందుకు స్మరించు కోవాలి ?... అనేది నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉన్నదని 1857 తరువాత భారత దేశ స్వాతంత్ర%శీ% కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాధులతో పోరాటాలు చేసి బ్రిటిష్ సైన్యానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ గొలుసు కట్టు చెరువు నీళ్ల తాగించి ముప్పు తిప్పలు పెట్టిన దిరుడు "రాంజి".గోండ్ ల స్వయం పాలనా కోసం ఆదివానీలపైన బ్రిటీషర్ల అత్య చారాలకు వ్యతిరేకంగ ఉద్యమించిన నాయకుడు.రెండు సార్లు ఆ కాలం లోనే అత్యాధునిక ఆయుధాలు కలిగిన బ్రిటిష్ సైన్యాన్ని ఓడించారు. నిర్మల్ లో ఉన్న కొండలు, గుట్టలు, అడవులను ఆసరాగా చేసుకొని రాంజీ బ్రిటిష్ సైన్యాన్ని ఓడించగలిగాడని రాంజీ గోండ్ తో ముఖ ముఖిగ తలపడి ఒడి%శీ%చడం,అంతం చేయడం సాధ్యం కాదని బ్రిటిష్ వారు భావించి అప్పటి నిర్మల్ కలెక్టర్ తో కలిసి కుట్ర పన్ని రాంజీ తన వెయ్యి మంది అనుచరులతో ప్రస్తుత సొన్ ప్రాంతంలో గోదావరి నది ప్రక్కన నిద్రిస్తున్న సమయంలో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం తో దొంగ చాటున పట్టు కున్నారు. ప్రస్తుత నిర్మల్ లోని ఎల్లపెల్లి, ఖురాన్ పేట్ మధ్యలో గల ప్రాంతంలో మర్రి చెట్టుకు రాంజీ గోండు తో సహా 1000 మందిని ఒక్కో ఊడకు ఒక్కొక్కరిని ఉరి తీశారన్నారు.నాటి నుండి ఆ చెట్టును వెయ్యి ఊడల మర్రి అని

# మహిళలకు అండగా షీ టీమ్: ఎస్పై రమాదేవి

- గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అవగాహన సదస్సు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న షీ టీం ఎస్సై రమాదేవి



భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 29 (వుదయం ప్రతినిధి ) కొత్తగూడెం కూలీ లైన్ అంగన్వాడీ సూపెర్వైజర్ అంగనవాడి టీచర్స్ నిర్వహించిన గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అనే అంశం పైన అవేర్నెస్ ప్రోగ్రాం కూలీ లైన్ హైస్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షీ టీమ్ ఎస్సై రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ సమానత్వం, మహిళా సాధికారత, చదువు వల్ల కలిగే ఉపయోగాలు, మహిళలు, సమాజం లో ఆడపిల్లలు ఎదురుకునే సమస్యలు, షీ టీమ్ పాత్ర, గురించి అవగాహనా కల్పించడం జరిగింది,ఆడపిల్లలు బాగా చదివి ఉద్యోగం చేయడం వల్ల మానసికంగా దైర్యంగా ఉండొచ్చు, ఏదైనా సమస్యని ఎదురుకునే దైర్యం, అన్యాయం జరిగితే ప్రశ్నించే దైర్యం వస్తుంది అన్నారు.తనతో పాటు తన కుటుంబానికి దైర్యం ఇవ్వచ్చు, సమాజంలో గౌరవం, గుర్తింపు పొందవచ్చు.

ఆడపిల్లలు సమాజంలో కానీ ఇంట్లో కానీ ఎలాంటి వేధింపులకి గురైన నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించొచ్చు అని వారి వివరాలు గొవ్యంగా ఉంచబడతాయని తెలిపారు. టీమ్ ఫోన్ 8712682131 నెంబర్ కి కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వగలరు అని తెలపడం జరిగింది .ఈ కార్యక్రమాం లో కూలీ లైన్ అంగన్వాడీ సూపెర్వైజర్ శారద, ప్రధానోపాధ్యాయుడు లాలు, అంగన్వాడీ టీచర్స్, స్కూల్ సిబ్బంది, షీ టీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జారె





మార్చి 29 దమ్మపేట, (వుదయం ప్రతినిధి):దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి గండుగులపల్లి సీతారామపురం గ్రామ పంచాయతీలలో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు అందించారు రెడ్యాలపాడు గ్రామంలో మాజీ యంపిపి సోయం ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ప్రస్తుత పరిస్థితిని గమనించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు అనంతరం ముష్టిబండ గ్రామంలో కుందుల ప్రభాకర్–పావని దంపతుల కుమారుడు ప్రణయ్ పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు అదే గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన దాంట్ల శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన ధైర్యంగా ఉండాలని సూచించారు ప్రభుత్వం పరంగా సహాయం అందిస్తామని భరోసానిచ్చారు ..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే జారెను సత్కరించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, కాక రమేష్



మార్చి 29 దమ్మపేట, (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సెషన్ సమావేశాలు ముగించుకొని ఇంటికి విచ్చేసిన అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆనందాన్ని వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్. ఇటీవలే జరిగిన శాసన సభ సమావేశాలలో నియోజకవర్గ సమస్యలపై, విద్య, వైద్యం మౌలిక వసతుల కల్పనపై వారి గళాన్ని, భాణిని వినిపించుటకు ఎమ్మెల్యే మరొక కోణంలో, వినూత్న రీతిలో పాట రూపంలో వినిపించి సహచర శాసన సభ్యుల మన్ననలు పొందటం విధితమే. అదే విధంగా శాసన సభలో ద్రవ్య వినిమయ బిల్లు గురించి మాట్లాడటం, మరొక ప్రత్యేక విషయం డిమాండ్స్ సందర్భంలో శాసన సభలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు మాట్లాడే అవకాశం రావడం గొప్ప విషయం. కొత్త సభ్యులకు అవకాశం రావడం చాలా అరుదు అలాంటి సందర్భంలో కూడా మన ఎమ్మెల్యే గారికి మాట్లాడే అవకాశం రావడం హర్షించదగిన విషయమని కాకా రమేష్ తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలపై, విద్యార్తిని, విద్యార్థుల, విద్య, వైద్యం మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేయడం, నియోజకవర్గ అభివృద్ధికి, శాంతి భద్రతలకు కావాల్సిన సదుపాయాలను, నిధులను కల్పించాలని జిల్లా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసి, నిధులు కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించడం విశేషం. అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు కృత్షతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, వాసం శ్రీను, పిఎ, నరేష్,కొర్స సాగర్, మడకం రాజేష్, తంగెళ్ళ విశ్వనాథ్, చంద్రశేఖర్,కామేశ్వరరావు,నందిగాం గౌతం,తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న చారుగండ్ల రాజశేఖర్



కోదాడ టౌన్ మార్చి 28 (వుదయం) కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రభుత్వ ఉపాధ్యాయులు చారుగండ్ల రాజశేఖర్ కు జేఎన్టీయూ హైదరాబాద్ ఆడిటోరియంలో సంకల్ప ఫౌండేషన్ వారు సంకల్ప ఎక్సలెన్స్ అవార్డును అందించారు. ఉపాధ్యాయ వృత్తి తో పాటు విజయిభవ పేరుతో ఐదు లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాసం పై శిక్షణను ఇస్తూ ప్రతి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ గ్రేట్ సాధించిన 120 మందికి ప్రతిభ అవార్డులను అందించారు రాజశేఖర్. ఆయన చేసిన సేవలను గుర్తించి సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుండ్ర రాజి ఈ అవార్డును అందించారు.రాజశేఖర్ కు అవార్డ్ రావడం పట్ల పలువురు పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామలింగారెడ్డి, విశ్రాంత డిఎస్పి ఉమాకాంతరెడ్డి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా జరిగిన తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం





మధిర మార్చి 29 (వుదయం ప్రతినిధి) తెలుగువారి ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం పునాదులపై తెలుగుదేశం పార్టీ అవిర్భవించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు పేర్కొన్నారు. అంతకుముందు పార్టీ కార్యాలయంపై తెలుగుదేశం జండాను చేకూరి శేఖర్ బాబు ఎగురవేశారు. టిడిపి శ్రేణులు ర్యాలీ గా బయలుదేరి జిలుగుమాడు క్లబ్ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ లో వున్న నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి పార్టీ కార్యాలయంపై తెలుగుదేశం జండాను చేకూరి శేఖర్ బాబు ఎగురవేశారు. శనివారం మధిర పార్టీ కార్యాలయంలో మధిర పట్టణ టిడిపి బాధ్యులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శేఖర్ బాబు మాట్లాడుతూ పాలకులు నిత్యం ప్రజలతోనే వుంటూ వారి సమస్యలను పరిష్కరించే ఒరవడికి శ్రీకారం చుట్టి తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కూడా అనివార్యంగా ఈ వద్ధతిని అనుసరించేలా చేసింది తెలుగుదేశమేనని తెలిపారు. అభివృద్ధి కి చిరునామా తెలుగుదేశమేనని, తెలంగాణ లో పూర్తి స్థాయిలో బలోపేతం చెందుతామని, పార్టీ మీద, నాయకుల మీద అవాకులు చెవాకులు పేలే వారికి తగిన గుణపాఠం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ మే నెలలో జరగబోయే మహానాడు తర్వాత తెలంగాణ లో స్పష్టమైన రాజకీయ కార్యాచరణ ప్రణాళికతో తెలుగుదేశం పార్టీ ప్రజల ముందుకు వస్తుందని, పార్టీకి చెందిన కేంద్ర మంత్రులతో రాష్ట్ర నాయకత్వం సమన్వయ పరుకుని పార్టీని బలోపేతం చేసే దిశగా తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఆలోచన చేస్తున్నారని తెలిపారు. ఐటిడిపి మాజీ నాయకులు వేమూరి సునీల్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం మొదలు నేటి వరకు టిడిపి ఆరు పర్యాయాలు అధికారంలో వుందని, నాలుగు సార్లు ప్రతిపక్ష పాత్ర నిర్వహించిందని తెలుపుతూ, దశాబ్దాలుగా ప్రజలను యిబ్బంది పెడుతున్న, బూజు పట్టిన పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, అధికార వికేంద్రీకరణ లోభాగంగా మండల వ్యవస్థ ఏర్పాటు, స్థానిక సంస్థల లో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు, మహిళలలకు ఆస్థి హక్కు తదితర సాహసోపేత సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మార్నీడి పుల్లారావు, వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, వంగాల రామకోటి, చావా శివాజి, గద్దల ప్రకాశరావు,వాని రెడ్డి నాగేశ్వరరావు, పాశం రామనాథం, మేడా వెంకటేశ్వరరావు, వేల్పుల కొండ, యడవల్లి నాగభూషణం, వీరవల్లి కోటేశ్వరరావు,దేవభక్తుని వెంకట్, ములకలపల్లి వినయ్, ఇంటి చంద్రమౌళి, పోతినేని కోటేశ్వరరావు, గద్దలఏసోబు, బత్తినేని రామకృష్ణ, మాదాసు మల్లయ్య, ఈదర వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఈశ్వర్, గద్దల నరసింహారావు, చటారి ముసిలి, మహిళా విభాగం బాధ్యులు కోనేరు రాణి, అంగడాల గోపి, ఆశీర్వాదం, బోణాల ప్రసాద్, జమ్ముల కోటేశ్వరరావు, చేకూరి లీలాప్రసాద్, తెలుగు యువత బాధ్యులు యలమంచిలి శివ, వినుకొండ కృష్ణమూర్తి, చెన్నం స్వామి, నాగులంచ శ్రీనివాసరావు, రాజారెడ్డి, వీరమాచినేని అశోక్, గద్దం మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలోనే రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా

**బొగ్గు రవాణాలో సత్తా చాటిన కొత్తగూడెం సింగరేణి ఏరియా**



భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 29 (వుదయం ప్రతినిధి ):కొత్తగూడెం సింగరేణి ఏరియా 28 మార్చ్ 2025 న ఒక్క రోజుకు గాను 80,931 టన్నుల బొగ్గు రవాణా చేసి సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేసిన ఏరియాగా రికార్డు నెలకొల్పింది. ఇందులో రైలు మార్గం ద్వారా 17 రేకులు (జే.వి.ఆర్.సి హెచ్.పి – 12 రేకులు ఆర్.సి హెచ్.పి – 05 రేకులు ) బొగ్గు రవాణా చేసి రైలు మార్గం ద్వారా 67,853 టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 13,078 టన్నులు మొత్తంగా 80,931 టన్నుల బొగ్గు రవాణా చేసింది. గత ఏడాది తేదీ.30 మార్చి 2024న 69,719 టన్నుల బొగ్గు రవాణాను రైలు మార్గం ద్వారా 15 రేకులు (జే.వి.ఆర్.సి హెచ్.పి – 12 రేకులు ఆర్.సి హెచ్.పి 03 రేకులు ) చేసి 60,059 టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 9,660 టన్నులు మొత్తంగా 69,719 టన్నుల బొగ్గు రవాణా చేసి సృష్టించిన రికార్డును ఇప్పటి వరకు మొత్తం సింగరేణిలో ఏ ఏరియాకు సాధించని ఘనత కొత్తగూడెం ఏరియాకు దక్కింది. కొత్తగూడెం ఏరియా ఈ అరుదైన రికార్డును (80,931 టన్నుల బొగ్గు రవాణా ) సాదించడం ద్వారా తాను సృష్టించిన రికార్డును తానే అధిగమించి,

రక్షణతో కూడిన ఈ సరికొత్త రికార్డును నెలకొల్పడం చాలా ఆనందదాయకంగా ఉందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రికార్డు ను నెలకొల్పటంలో భాగస్తులైనటువంటి ఉద్యోగులకు, అధికారులకు యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించి కొత్తగూడెం ఏరియా పురోగాభివృదికి తోడ్పడుతూ కంపెనీ పురోగాభివృద్ధిలో కొత్తగూడెం ఏరియా ప్రధాన భూమిక పోషించటానికి కృషిచేయాలని అన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**బిస్మారాజ్ ఫౌండేషన్ చైర్మెన్ రాజ్ కుమార్ రెడ్డి**



నారాయణపేట టౌన్ మార్చ్ 29( వుదయం ప్రతినిధి) మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఉగాది పండుగను పురస్కరించుకుని భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీ.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ సాగర్ కాంప్లెక్స్ లో పని చేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సాగర్ కాంప్లెక్స్ కమ్యూనిటీ హాల్ వద్ద శనివారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో, హైదరాబాద్, తదతర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లను, చీరలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని హామీనిచ్చారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేయడం అభినందనీయమని మహిళా పారిశుద్ధ్య కార్మికులు అన్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ సేవారంగంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ బి.బాలకృష్ణ అధిక సంఖ్యలో మహిళా పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా సాంప్రదాయ దినోత్సవం

**సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు అధ్యాపకులు**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**కళాశాల జీవితంలో జరుపుకునే దినోత్సవాలు ప్రతి విద్యార్థికి ప్రత్యేకమైన జ్ఞాపకాలు**

**ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు**





నాగర్ కర్నూల్ మార్చి 29(వుదయం ప్రతినిధి) జిల్లా లోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెంలో గల శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎ)లో శనివారం సాంప్రదాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు. రోజూ కళాశాలకు ఆధునిక దుస్తుల్లో వచ్చే విద్యార్థిని విద్యార్థులు, మహిళా అధ్యాపకులు ఈ రోజు మాత్రం సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తమ సంస్కృతిని చాటుకున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు, అధ్యాపకులు విద్యార్థులు, అధ్యాపకులు చీరలు, లంగావోణీలు, ధోతీలు, పంచెలు, కుర్తా, ప్యాంట్లు వంటి సాంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులు మహిళా అధ్యాపకులు బతుకమ్మ ఆటలు, నృత్యాలు,ర్యాంపు వాక్ మరియు ఆటపాటలతో హోరెత్తించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ కళాశాల జీవితంలో జరుపుకునే దినోత్సవాలు ప్రతి విద్యార్థికి ఎల్లప్పుడూ చాలా ప్రత్యేకమైన జ్ఞాపకాలు అని వివరించారు.ఈ నాటి ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తమ సంస్కృతి, సాంప్రదాయాల గురించి అవగాహన కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, డాక్టర్ శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, ప్రవళిత,రమ్య, యాదగిరి, మనోజ్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరో కిడ్జీ స్కూల్ లో ఉగాది సంబరాలు







సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు మార్చి29(వుదయం ప్రతినిధి): పటాన్చెరు పట్టణంలో గల యూరో కిడ్జీ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహేష్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్ గారు మాట్లాడుతూ నేటి విద్యార్థులే తర్వాత తరానికి మార్గదర్శకంగా నిలుస్తారని కావున వారికి తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాల గురించి తెలియాలని అదేవిధంగా తెలుగువారికి ఉగాది పర్వదినం యొక్క ప్రాముఖ్యత తెలియాలని అందుకే ఉగాది ఉత్సవాలు పాఠశాలలో నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తెలుగు సంస్కృతికి తెలిపే విధంగా వివిధ వేషధారణలో వచ్చి ఉగాది యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంజన గారు , సుజాత గారు , అన్నపూర్ణ గారు, ఉమారాణి గారు, మమత గారు మరియు అధిక సంఖ్యలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కల్లూరుగూడెంలో పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేయనున్న మంత్రి తుమ్మల



వేంసూరు మార్చ్ 29 (వుదయం ప్రతినిధి) ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు వేంసూరు మండలం లోని కల్లూరుగూడెం గ్రామం లో నూతన పామాయిల్ ఫ్యాక్టరీ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర మంత్రులు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి , డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిధులుగా హాజరై శంకుస్థాపన చేయనున్నట్లు వేంసూర్ మండల పార్టీ అధ్యక్షులు కారస చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు

# ముందస్తుగా ఉగాది పచ్చడిని విద్యార్థులకు రుచి చూపిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు.





ఖానాపురం మార్చి 29 వుదయం ప్రతినిధి. మండలంలోని మంగళవారిపేట, బుధరావుపేట గ్రామాల్లోని పాఠశాలలోని విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ముందస్తుగా విద్యార్థులకు ఉగాది పచ్చడి రుచి చూపించారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా విద్యార్థులకు సెలవు ఉండడంతో శనివారం ఆయా పాఠశాలలోని విద్యార్థులకు ఉగాది పండుగ గురించి వివరించి ఉగాది పచ్చడిని ఆయా పాఠశాలలో తయారు చేయించి విద్యార్థులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేసినట్లు ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయ బంధము ఎంఆర్పి, సిఆర్పి బృందం విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం



జన్నారం, మార్చి 29(వుదయం విలేఖరి) జన్నారం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు పులిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జన్నారం బస్టాండ్ వద్ద సభ్యులు టిడిపి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఇంటి పార్టీ టిడిపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొల్లపల్లి ప్రసాద్,ఉప్పుల విజయ్, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన జర్నలిస్టులు



నాగర్ కర్నూల్ మార్చి 29(వుదయం ప్రతినిధి)పేద జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో మాట్లాడినందుకు గానూ టీయూడబ్ల్యూజే నాగర్ కర్నూల్ నియోజకవర్గ కమిటీ, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శనివారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డిని కలిసి పూల బొకే అందజేశారు. జర్నలిస్టుల సమస్య అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఎమ్మెల్యేకు జర్నలిస్టుల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయాలని తాను అసెంబ్లీలో మాట్లాడటమే కాకుండా ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రితో కూడా మాట్లాడానన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించనున్నట్లు కూడా మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. అదే విధంగా స్థానికంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యుజె (ఐజేయూ) సీనియర్ జర్నలిస్టు పలుస విజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాగ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్, టీయూడబ్ల్యుజె (ఐజేయూ) తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి, ఉపాధ్యక్షుడు రామ్ ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొహమ్మద్ దర్వేష్, కోశాధికారి అల్లం పల్లి రమేష్, సీనియర్ నాయకులు కొండకింది మాధవరెడ్డి, ప్రదీప్ కుమార్, వినయ్ గౌడ్ ,అవుట వెంకటస్వామి, ప్రసాద్, యూనియన్ సహాయ కార్యదర్శి మస్కూరి బంగారయ్య, కార్యవర్గ సభ్యులు మిద్దె బంగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



ఖానాపూర్,మార్చ్ 29(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప్రారంభించారు. వేసవికాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా పోన్కల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం రోజున మధ్యాహ్నం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత నేపథ్యంలో గ్రామ పంచాయతీ అధికారులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పొనకల్ ఈఓ రాహుల్, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రైతుల సేవలో మధిర సహకారసంఘము.

రైతుల అభివృద్ధే మా లక్ష్యం: మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్



మధిర మార్చి 29 (వుదయం ప్రతినిధి)

మధిరలో శనివారం జరిగిన ది రైతు సేవ సహకార సంఘము లిమిటెడ్ మహా జన సభ లో అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ రైతుల అభివృద్ధే మా లక్ష్యం అన్నారు. రైతులకు సకాలం లో ఋణములు విత్తనములు, ఎరువులు పంపిణి చేయటమే లక్ష్యం గా పెట్టుకున్నాం అన్నారు. సంఘము నందు 488 మంది రైతులకు గాను రుణమాఫీ కింద రూ: 3 కోట్ల 29 లక్షలు రూపాయలు పంపిణి చేసాము అన్నారు గత సంవత్సరం సంఘము సుమారుగా 13 లక్షల రూపాయల లాభం లో ఉన్నదని తెలిపారు. ఈ సమావేశానికి అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ ఏడుకొండలు, సంఘ డైరెక్టర్ శ్రీ వనమా పిచ్చయ్య , అసిస్టెంట్ మేనేజర్ గోపిరెడ్డి ,సంఘ సెక్రటరి డి శ్రీనివాస్, స్టాఫ్ అసిస్టెంట్ నాళ్ళ సుబ్బారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి!

- బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే రుణం మంజూరు చేయాలి!
- డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్



జిల్లా నాయకులు మంద నవీన్,వేల్పుగొండ నర్సింగరావు, డిబీఎఫ్ నాయకులు మోరే ఐలయ్య, కదిరిక మల్లేశం,జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ, మార్చి 29(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం గడువు తేదీని పొడిగించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) అధ్యక్షుడు మాదాసి సురేష్ కోరారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ రాజీవ్ వికాసం పథకానికి కావాల్సిన కులము ఆదాయం,నివాసం తదితర సర్టిఫికెట్స్ మీసేవ సర్వర్ డౌన్ వలన మరియు వరుసగా సెలవులు రావడంతో సకాలంలో అందక చాలా మంది నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని కావున ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో అందేలా చూడాలని అన్నారు. గ్రామసభలు, వార్డు సభల ద్వారానే పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే పూర్తి రాయితీతో రుణాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిస

# పింగిలి కళాశాలలో ఉగాది వేడుకలు




హనుమకొండ, మార్చి 29(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో శనివారం రోజున తెలుగు విభాగం, సాంస్కృతిక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి .చంద్రమౌళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ అని మన సంస్కృతీ సంప్రదాయాలకు ఇది అద్దం పడుతుందని అన్నారు. కళాశాల తెలుగు విభాగాధిపతి ఎస్.మధు మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరం సమస్త శుభాలను కలిగించాలని కోరుకుంటూ ఉగాది కవితను వినిపించి ఉగాది విశిష్టతను వివరించారు. తెలుగు విభాగ అధ్యాపకురాలు సంస్కృతిక విభాగం సమన్వయ కర్త లక్ష్మీ కాంతం ఉగాది ప్రాధాన్యతను తెలియజేశారు. రత్నమాల ఉగాది కవితలు వినిపించారు . తదనంతరం షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని అందరూ ఆనందంగా సేవించారు. ఉగాది శుభాంకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, ఐ క్యూ ఏ సీ కో ఆర్డినేటర్ డా. సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం.అరుణ,తెలుగు అధ్యాపకులు సునీత, వివిధ వి బ . ా గ ా ల అధిపతులు రాజేశ్వరి,మమత,సుజాత,రామకృష్ణారెడ్డి,సారంగపాణి,శ్రీనివాస్,పద్మ లకన్ సింగ్, సువర్ణ,రాంరెడ్డి,రాజిరెడ్డి, రామేష్ కుమార్,సునీత భోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగాది రంజాన్ శ్రీరామ నవమి పండుగల నేపథ్యంలో పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి...

వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి...

ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే అధికారులు స్పందించాలి...

జగిత్యాల మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ సమీక్ష



జగిత్యాల మార్చి 29 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి ఉగాది రంజాన్ పండుగల నేపథ్యంలో పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మున్సిపల్ కమిషనర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు వేసవికాలం నేపథ్యంలో జగిత్యాల పట్టణంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆదేశించారు వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు ఎక్కడెక్కడ సమస్య ఉంది వార్డులో నీటి సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఆరా తీశారు క్షేత్ర స్థాయిలో వార్డులలో పరిశీలన చేయటం ద్వారా సమస్యలు దృష్టికి వస్తాయన్నారు డబల్ బెడ్ రూం ఇండ్లలో నివసిస్తున్న ప్రజలకు వేసవి లో నీటి ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన నాయకులు ఆడువాల లక్ష్మణ్ వొద్ది రామ్మోహన్ రావు జుంభర్తీ రాజ్ కుమార్ టిపిఓ శ్రీనివాస్ టిపిఎస్ ప్రవీణ్ పాల్గొన్నారు

# విశ్వావసు నామ ఉగాది పచ్చడి పంపిణీ...



కోదాడ టౌన్ మార్చి 28 (వుదయం) ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా

బాయ్స్ హై స్కూల్ లో ఉగాది ఉత్సవాలు స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హర్యానా, తెలంగాణ రాష్ట్ర ప్రజల వేషధారణ ప్రదర్శన, ఉగాది పంచాంగ శ్రవణం వివరణ చేయగా, హర్యానా తెలంగాణ రాష్ట్రాల వేషధారణతో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు వినూత్నంగా ఉగాది ఉత్సవాల సంబరాలు నిర్వహించడం పట్ల కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి .సలీం షరీఫ్ అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరికీ శారీరక మానసిక ఆయురారోగ్యాలు, పాఠశాల విద్యాభివృద్ధి చెందాలని ఆశీర్వదించి, ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉగాది పచ్చడి బొబ్బట్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, వీ. మీనాక్షి , సీనియర్ ఉపాధ్యాయులు డి. లింగయ్య, ఎం . వీర బ్రహ్మాచారి , కె .రామకృష్ణ ,కోఆర్డినేటర్ ఏ. పద్మావతి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల భాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ ఇల్లు ఎంపీడీఓ కార్యాలయం లో నిర్మించాలి



వెల్దండ మార్చ్ 29 (వు దయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతల పెట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణం ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో లో నిర్మించాలని బిజెపి నాయకులు నకిరేకంటి శ్రీనివాసులు పేర్కొన్నారు వెల్దండ మండల కేంద్రంలోని ని అత్యంత విలువైన స్థలం లో నిర్మించాలని తలపెట్టడము అటు ప్రభుత్వం నికి కానీ అధికారపార్టీ నాయకులకు కానీ మంచిది కాదని నక్కరకంటి శ్రీనివాసులు అన్నారు రానున్న రోజుల్లో గ్రామపంచాయతి లో అభివృద్ధి పనులకు స్థలం దొరుకదని అసలు వెల్దండ మండలకేంద్రం లో కూరగాయల మార్కెట్ మటన్ మార్కెట్ కు స్థలం అందుబాటులో లేక రోడ్ల పక్కన అమ్ముతున్నారు దానితో ప్రజల ఆరోగ్యలను కూడా పట్టించుకోవాలని అదేవిధంగా మండల కేంద్రంలో ఉపాధి లేక యువత ఇబ్బందులు పడుతున్నారని అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ కడితే గ్రామ పంచాయతీ కి కూడా నిధులు సమకూరుతాయని యువతకు ఉపాధి మహిళాసంఘాలకు కట్టిన షెట్టర్ లు అందుబాటులో తేవలాని డిమాండ్ లేని పక్షము లో మండల కేంద్రం లో ని అన్ని యువజన సంఘాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహిస్తామాని హెచ్చరించారు


# కళ్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి మార్చి 29 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన 8 లక్షల 74 వేల రూపాయల విలువ గల 43 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అలాగే 7 లక్షల 812 రూపాయల విలువగల ఏడు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్లలో క్యాంపస్ డ్రైవ్...




కోరుట్ల మార్చి 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం వారు నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పనలో ధ్యేయంగా ప్రతి రెండు నెలలకు ఒకసారి బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల కొరకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు ఇప్పటి వరకు 12 సార్లు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరిగింది అదే విధంగా ఈ ఏప్రిల్ నెలలో 2 వ తేదీ బుధవారం రోజున 13వ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 02 ఏప్రిల్ 2025 బుధవారం ఉదయం 10 గంటలకు నిమిషాలకు యాక్సిస్ బ్యాంక్ హెచ్డిఎఫ్సి బ్యాంకులలో ఉద్యోగాల కొరకు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది కావున కోరుట్ల పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోగలరు ఉద్యోగాలు కల్పించడంలో భాగంగా మన శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఇప్పటి వరకు 12 క్యాంపస్ డ్రైవులు నిర్వహించి వందల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు. మీకు సహాయం కొరకు ఈ కింది నెంబర్లను సంప్రదించండి 8106764653 విద్యా అర్హతలు గ్రాడ్యుయేషన్ 30 సంవత్సరాలు వయసు మించకూడదు డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ కి సంబంధించిన సర్టిఫికెట్లు ఆధార్ కార్డు మీ యొక్క రెస్యూమ్ తీసుకొని ఇంటర్వ్యూకి రాగలరు

## చలో ఢిల్లీకి మద్దతుగా బైక్ ర్యాలీ



జన్నారం, మార్చ్ 29(వుదయం విలేకరి) చలో ఢిల్లీకి మద్దతుగా జన్నారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నామని బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాట సమితి రాష్ట్ర నాయకులు కోదూరి చంద్రయ్య తెలిపారు. శనివారం జన్నారంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే పోరు గర్జన సభకు మద్దతుగా జన్నారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాల సమర్పణ భారీ బైక్ ర్యాలీలు ఉంటాయన్నారు. ఆయా కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## పేదముస్లీం కుటుంబానికి రంజన్ కానుకను అందించిన సాయిని ప్రసాద్ నేత



జన్నారం, మార్చ్ 29(వుదయం విలేకరి) ముస్లిం సమాజమంతా అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జన్నారం మండల కేంద్రానికి చెందిన అజ్జు బాయ్ కుటుంబానికి నిత్యవసర వస్తువులతో కూడిన రంజన్ కానుకను ఎస్సీటీ సంస్థ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వోల్లాల నర్సాగౌడ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ జన్నారం మండల యావత్ ముస్లిం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, స్నేహపూర్వకంగా సోదర భావంతో అందరూ ఐక్యతగా ఉండాలని, మండల అభివృద్ధిలో ముస్లిం సమాజమంతా భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పొన్కల్ పట్టణ అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, గట్టు ముజ్జన్న, కాడాల నరసయ్య, దుర్గం లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన చైతన్య యూత్



కొండపాక మార్చి29(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన నిరుపేద సుంచు బాలమల్లు గత నాలుగు రోజుల కింద అనారోగ్యానికి గురై చనిపోయాడు. నాలుగు సంవత్సరాల కిందే ఇద్దరు కొడుకుల్లో ఒకరు రోడ్డు ప్రమాదం లో చనిపోగా, ఇంకో కుమారుడు అనారోగ్యం వల్ల చనిపోయి తీరని దుఃఖాన్ని మిగిల్చి పోగ నాలుగు రోజుల కింద బాలమల్లు మృతిచెందారు. విషయం తెలుసుకున్న గ్రామ చైతన్య యూత్ అధ్యక్షులు నందకుమార్, సభ్యులు నాగరాజు, మధు, జగన్ లతో కలిసి తమ వంతు సహాయంగా శనివారం రోజు 16 వేల 600 వందల రూపాయలను మృతుని భార్య, చిన్న కుమారునికి అందజేశారు. ఆర్థిక బాధల్లో ఉన్న ఈ కుటుంబానికి చేతనైన సహాయం చేసి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## రాయల్ మోడల్ స్కూల్ లో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు...




కుత్బుల్లాపూర్, మార్చి 29,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ లోని రాయల్ టాలెంట్ స్కూల్ లో ఎన్యూవల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ముఖ్య అతిధిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ముఖ్యంగా పిల్లలలో శారీరక మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయని తద్వారా చక్కని ఆరోగ్యంతో పిల్లలు ఉల్లాసంగా ఉంటారని రాయల్ మోడల్ స్కూల్ యాజమాన్యం వారు చక్కని కాన్సెప్ట్ తో విద్య నేర్పించడమే కాకుండా క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయం అన్నారు. అనంతరం ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు, లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ బిక్షపతి యాదవ్, హై కోర్ట్, న్యాయవాది పురుషోత్తం రెడ్డి, హెచ్ సి ఎ ఫార్మర్ క్రికెటర్ సి నర్సింగరావు, ప్రిన్సిపాల్ డి.ఝాన్సీ రాణి, వైస్ ప్రిన్సిపాల్ కె.పర్వీన్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన జర్నలిస్టులు



నాగర్ కర్నూల్ మార్చి 29(వుదయం ప్రతినిధి) పేద జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో మాట్లాడినందుకు గానూ టీయూడబ్ల్యూజే నాగర్ కర్నూల్ నియోజకవర్గ కమిటీ, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శనివారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డిని కలిసి పూల బొకే అందజేశారు. జర్నలిస్టుల సమస్య అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఎమ్మెల్యేకు జర్నలిస్టుల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయాలని తాను అసెంబ్లీలో మాట్లాడటమే కాకుండా ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రితో కూడా మాట్లాడానన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించనున్నట్లు కూడా మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. అదే విధంగా స్థానికంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూజె (ఐజేయూ) సీనియర్ జర్నలిస్టు పలుస విజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాగ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్, టీయూడబ్ల్యూజె (ఐజేయూ) తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి, ఉపాధ్యక్షుడు రామ్ ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొహమ్మద్ దర్వేష్, కోశాధికారి అల్లం పల్లి రమేష్, సీనియర్ నాయకులు కొండకింది మాధవరెడ్డి, బొగ్గు బంగారయ్య, మిద్దె బంగారయ్య, అవుట వెంకటస్వామి, ప్రసాద్, వినయ్, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గిరిజన నాయకులు..





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్)( వుదయం ప్రతినిధి) బంజారా భాష గోర్బోలినీ రాజ్యాంగంలోని 8వ, షెడ్యూల్ లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిచండం పై హర్షం వ్యక్తం చేస్తూ, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శేఖర్, హాజరైయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంజారాలు అనేక ప్రాంతాల్లో వేరు వేరు రాష్ట్రాల్లో నివసిస్తున్న బంజారాలు మాట్లాడే భాష ఒక్కటే అని .. ఈ బాషకు రాజ్యాంగంలో గుర్తింపు లేక అనేక సంవత్సరాలుగా గిరిజన భాష రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని బంజారాలు చేస్తున్న పోరాటాలు చేసిన, ఏ ప్రభుత్వం కూడా, బంజారాల ఆవేదనను పరిగణంలోకి తీసుకోలేదన్నారు.. రేవంత్ రెడ్డి సర్కార్ లో బంజారాల కోరికను తీర్చి మరోసారి బంజారాల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని తెలిపారు.. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని చెప్పారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటిలింగం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, అంగోత్రి వెంకన్న, ధరావత్ కృష్ణ, ఫరీద్, దాసరి నాని, తదితరులు పాల్గొన్నారు

## శివరామ క్షేత్రంను సందర్శించి శుభకార్యంకానీ నూతన పనులు మొదలుపెడితే అంతా శుభం జరుగుతుంది.

### ఆలయ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు.



ఖానాపురం మార్చి 29 వుదయం ప్రతినిధి.మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని నూతనంగా నిర్మించిన శివరామ క్షేత్రంను భక్తులు ప్రజలు శుభకార్యం మొదలు పెట్టే ముందుగాని మరే ఇతర నూతన కార్యక్రమాలను పనులను మొదలు పెట్టే ముందుగాని పెళ్లిరోజుగాని పుట్టినరోజు సందర్భంగా శివరామ క్షేత్రాన్ని దర్శించుకుని పూజలు నిర్వహిస్తే ఆ కుటుంబానికి అంతా శుభం జరుగుతుందని ఆలయ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు ప్రజలకు భక్తులకు తెలిపారు. అలాగే శనివారం పెళ్లిరోజు సందర్భంగా ఆలయ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావుసరస్వతి దంపతులు, కర్రే రాధికరమేష్ యాదవ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆలయంలో ఆలయ అర్చక స్వామి అన్వేష్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరువురి దంపతులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, అనంతరం ఆలయ చైర్మన్ పెళ్లిరోజు జరుపుకున్న దంపతులను ఆలయ ఆవరణలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి మార్చి 29(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలకేంద్రంలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మహాదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ మహాదేవపూర్ ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్ శశాంక్ హాజరై తెలుగు సంస్కృతి గొప్పదనాన్ని సంప్రదాయాల్లో దాగివున్న సైన్స్ ను వివరించారు. వేగంగా పరుగులు పెడుతున్న సాంకేతిక యుగంలో సనాతన సంప్రదాయం అనేది ఏమిటో కూడా తెలుసుకునే సమయం దొరకని పరిస్థితి. దానివల్ల తెలుగు ఏంటి తెలుగు సంస్కృతి ఏంటి పండగలేమిటీ అనేది పూర్తిగా తెలుసుకోలేకపోతే మనం ఎవరమో మన పూర్వీకుల సంస్కృతి ఏమిటో తెలియజేయడం కోసం ముందస్తు ఉగాది సంబురాలు నిర్వహించడం అనేది మంచి ఆలోచన అని వారు అభినందించారు. ఈ వేడుకల విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి సీతకోక చిలుకల్లా గంతులు వేస్తూ ఆనందంగా పాల్గొన్నారు. అనంతరం ఉగాది పచ్చడిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, మడక మధు,తిరుపతి రెడ్డి, లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సెట్టి కరుణ కుటుంబానికి చేయూత.



యాదాద్రి భువన గిరి/రాజాపేట, మార్చి 29 వుదయం ప్రతినిధి: రాజాపేట గ్రామం లో లినరిశెట్టి కరుణలి (సుభాష్ నగర్ )లో మృతి చెందగా ఆ కుటుంబనికి శనివారంలిలిజై శ్రీరాం ఫౌండేషన్లిలి వారు లిలి5000లిలి ఆర్థిక సహాయం అందజేసి, పరామర్శించారుఈ కార్యక్రమం లో ఊట్కూరి అశోక్,ధచాపల్లి శ్రీనివాస్, బెడిద కృష్ణ, అంకతి భాస్కర్,దిడ్డి నర్సింలు, చింతం వేణు, కుంట కర్ణాకర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం చేయడం పట్ల జైశ్రీరామ్ ఫౌండేషన్ ను పలువురు అభినందించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పోలీసు పటిష్ట బందోబస్తు.

**బందోబస్తులో 1500 మంది పోలీసు సిబ్బంది.**

**సభకు వచ్చే ప్రజలు, వాహనదారులు పోలీసు సూచనలు పాటించాలి.**

**మీటింగ్ ప్రాంగణానికి అన్ని మార్గాల్లో వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలు కేటాయింపు........%ఖ%. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**



కోదాడ సూర్యాపేట మార్చి 29(వుదయం)నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజుర్నగర్ పర్యటన సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీసులు అన్ని రక్షణ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ తెలిపారు. హుజుర్నగర్ లో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, మార్గాలు, సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను, హెలిపాడ్ ప్రదేశాన్ని ఎస్పీ, పోలీసు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1500 పోలీసు సిబ్బంది రక్షణ బందోబస్తు నిర్వహిస్తారని, జిల్లా యంత్రాంగం, ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా పని చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే వారి వాహనాల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వాహనాలు ట్రాఫిక్ జామ్ అవకుండా వాహనాల దారి మళ్లించామన్నారు. సభకు వచ్చే వారు వాహనాలను ఆయా మార్గాల్లో ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి, హుజూర్నగర్ సి ఐ చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## సాగర్, వర్ధంచందర్ కుటుంబాలను పరామర్శించిన యాదవ మహాసభ నేతలు



ములుగు, మార్చి 29(వుదయం ప్రతినిధి) : ములుగు జిల్లా కేంద్రంలోని గొల్ల వాడలో గల తెలంగాణ యాదవ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు మాదం సాగర్ యాదవ్ కుటుంబ సభ్యులను, గోవిందరావు పేట మండలం పసర గ్రామంలో యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ధంచందర్ రాజ్ తల్లి పరమ పది%శీ%చడంతో రాష్ట్ర అధ్యక్షులు కురాకుల నాగభూషణం యాదవ్, ప్రధాన కార్యదర్శి యేష బోయిన సాంబయ్య పరామర్శించి వారిని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఇటీవల సాగర్ యాదవ్ తండ్రి పరమ పదించడం శుక్రవారం రోజున నాగభూషణం యాదవ్ ఉమ్మడి జిల్లా లోని యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు దేవన బోయిన కుమార్ యాదవ్, యేల్పుల కన్నయ్య యాదవ్, జున్ను సురేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు బోల్ల చంద్రమౌళి యాదవ్, కోరే రవి యాదవ్, జిల్లా ప్రధాన బాధ్యులతో పాటు ఖమ్మం జిల్లా అధ్యక్షులు బారి మాల్సూరు యాదవ్, ఫోర్త్ ఎంప్లాయిస్ అధ్యక్షులు లింగయ్య యాదవ్ తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికీ మంత్రి పదవి ఇవ్వాలి.

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్.**



ఖానాపురం మార్చి 29 వుదయం ప్రతినిధి. ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తోపాటు హైకమాండ్ గుర్తించి వెంటనే మంత్రి పదవి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను నాయకులను ప్రజలను కాపాడుకుంటూ గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేసిన నియోజకవర్గ ఎమ్మెల్యేకు ప్రస్తుతం భర్తీ చేసే మంత్రి పదవులలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను అధిష్టానాన్ని హై కామాండ్లను రాష్ట్ర యువజన కాంగ్రెస్ తరపున నియోజకవర్గ ప్రజల తరపున కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, ఎన్ఎస్ యుఐ మండల వైస్ ప్రెసిడెంట్ నగరబోయిన మహేష్, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోలుకల మురళి, యూత్ నాయకులు నాగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం.

**– పసుపు జెండా ఎగురవేసిన తెలుగుదేశం, టిఎన్టియుసి.**



బూర్గంపహాడ్ మార్చి 29 (వుదయం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ, ఐ టి సి అనుబంధ యూనియన్ టిఎన్టియుసి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, మండల పార్టీ అధ్యక్షుడు తాళ్లూరి జగదీశ్వర్ రావు, జిల్లా నాయకులు గల్లా నాగభూషయ్, చావ మహేశ్వర్ రావు, మైనార్టీ నాయకులు అజీజ్, కంచేటి వెంకటేశ్వర్ రావు, కాకర్ల సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు నెట్టెం భాస్కర్, ఐ టి సి అనుబంధ యూనియన్ టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కరి రాజేంద్ర ప్రసాద్, కార్యవర్గ సభ్యులు చావ రవి, బివి సుబ్బారావు, పిడుగు కొండల రావు, పోటు నరేష్ , కుందేటి శ్రీనివాస్, సాయి బాబు, టీడీపీ నాయకులు నరసింహారావు ఇతర తెలుగుదేశం నాయకులు, టి.ఎన్.టి.యుసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజినెస్






## కీలక రంగాల మందగమనం

దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం స్పష్టమవుతోంది. అత్యంత కీలకమైన ఎనిమిది మౌలిక వసతుల రంగాల ఉత్పత్తి పడకేసింది. 2025 ఫిబ్రవరిలో మౌలిక వసతుల రంగాలు ఉత్పత్తి పెరుగుదల ఏకంగా 2.9 శాతానికి పరిమితమయ్యింది

. ఇది ఐదు నెలల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. గతేడాది సెప్టెంబర్‌లో అత్యల్పంగా 2.4 శాతం వృద్ధి చోటు చేసుకుంది. 2024 ఇదే ఫిబ్రవరిలో 7.1 శాతం వృద్ధి నమోదయ్యింది.

వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన ఫిబ్రవరి మాసంలో బొగ్గు (1.7 శాతం), రిఫైనరీ ఉత్పత్తులు (0.8 శాతం), ఉక్కు (5.6 శాతం), విద్యుత్ (2.8 శాతం) వంటి రంగాల్లో ఉత్పత్తి క్షీణించింది. మరోవైపు ఎరువులు, సిమెంట్ రంగాలు వరుసగా 10.2 శాతం, 10.5 శాతం చొప్పున వృద్ధితో మెరుగైన పనితీరును కనరబ్చాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి కాలంలో కీలక రంగాల ఉత్పత్తి 4.4 శాతానికి పరిమితమయ్యింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 7.8 శాతం రికార్డ్ వృద్ధి చోటు చేసుకుంది. ఈ ఎనిమిది రంగాలు మొత్తం దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో 40.27 శాతం వాటాను కలిగి ఉన్నాయి. అధిక ధరలు, నిరుద్యోగం, ప్రజల ఆదాయాలు తగ్గడం తదితర పరిణామాలు వస్తు డిమాండ్‌ను దెబ్బతీస్తున్నాయి. దీంతో కొనుగోళ్లు తగ్గుతున్నాయి. ఈ ప్రభావం కీలక మౌలిక వసతుల రంగాల ఉత్పత్తిపై ప్రభావం చూపుతుతున్నాయని తెలుస్తోంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పరిశ్రమలు, ఉపాధి మరింత దెబ్బతినె అవకాశాలున్నాయి.

## ఏటీఎం వైపు వెళ్లారో.. బాదుడే



బ్యాకింగ్ వినియోగదారులపై మరో భారం పడనుంది. నగదు ఉపసంహరణ లేదా ఇతర సేవల కోసం ఇక నుంచి పరిమితి మించి ఏటీఎం వినియోగిస్తే ఒకొక్క లావాదేవీపై రూ.23 చొప్పున భారం పడనుంది. ఈ మేరకు వినియోగదారులపై ఛార్జీల బాదుడుకు బ్యాంకులు ప్రతిపాదించగా అందుకు భారత రిజర్వుబ్యాంకు అనుమతులిచ్చింది. వచ్చే మే నెల 1వ తేదీ నుంచి పెరిగిన ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. సాధారణంగా కస్టమర్లకు ఒక నెలలో సొంత బ్యాంకు ఏటీఎం నుంచి ఐదు లావాదేవీలు (నగదు, బ్యాలెన్స్ ఎంక్వైరీ, మినీ స్టేట్‌మెంట్) ఉచితంగా పొందొచ్చు. అదే వేరే బ్యాంకు ఏటీఎం నుంచి అయితే మెట్రో ప్రాంతాల్లో 5 లావాదేవీలు, ఇతర ప్రాంతాల్లో 3 లావాదేవీలకు అనుమతిస్తారు. ఈ పరిమితి దాటితే లావాదేవీ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఒక్కో లావాదేవీకి రూ.21 చొప్పున ఖాతాదారుల నుంచి రుసుము వసూలు చేస్తున్నారు. ఆర్‌బిఐ తాజాగా అనుమతించిన నేపథ్యంలో ఆ మొత్తం రూ.23కి పెరగనుంది. బ్యాంకింగ్ సేవల్లో ఒకప్పుడు విప్లవాత్మకంగా భావించిన ఏటీఎంల్ను.. డిజిటల్ చెల్లింపుల పెరుగుదలతో సవాళ్లను ఎదుర్కొంటున్నా యి. అయితే గ్రామీణ ప్రాంతాల్లోనూ, ఇంటర్నెట్ సేవలందని ప్రాంతాల్లోనూ నేటికీ ఎటిఎంలే కీలకం. తాజా ఫీజు పెంపు నేపథ్యంలో గ్రామీణ ప్రజలపై అధిక భారం పడనుంది.

# ఇందులో ఎలాంటి మార్పు లేదు..

### ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ!




కేంద్ర ప్రభుత్వ చిన్న పొదుపు పథకాలు పోస్టాఫీసు పథకాలు, కొన్ని పథకాలు వాణిజ్య బ్యాంకులలో కూడా అందుబాటులో ఉన్నాయి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్, పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ, కిసాన్ వికాస్ పత్ర మొదలైన పథకాలు జాబితాలో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం రాబోయే త్రైమాసికానికి వివిధ చిన్న పొదుపు పథకాల వడ్డీ రేట్లను ప్రకటించింది. 2025 ఏప్రిల్ నుండి జూన్ వరకు ఉన్న త్రైమాసికానికి పీపీఎఫ్, పోస్ట్ ఆఫీస్ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ సహా వివిధ చిన్న పొదుపు పథకాలకు మునుపటి వడ్డీ రేటును కొనసాగించాలని నిర్ణయించింది. వరుసగా ఐదు త్రైమాసికాలుగా వడ్డీ రేటులో మార్పు జరగలేదు. ఏప్రిల్ 1, 2024 నుండి జూన్ 30, 2025 తో ముగిసే ఈ సంవత్సరం మొదటి త్రైమాసికానికి వివిధ చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు లేదు. 2024-25 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో ఉన్న రేట్లే కొనసాగుతాయరి ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ చిన్న పొదుపు పథకాలు పోస్టాఫీసు పథకాలు, కొన్ని పథకాలు వాణిజ్య బ్యాంకులలో కూడా అందుబాటులో ఉన్నాయి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్, పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ, కిసాన్ వికాస్ పత్ర మొదలైన పథకాలు జాబితాలో ఉన్నాయి. సుకన్య సమృద్ధి యోజన అత్యధిక వడ్డీ రేటును కలిగి ఉంది. వివిధ చిన్న పొదుపు పథకాల వివరాలు, వాటి తాజా వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి. పోస్టాఫీసులో తెరిచిన పొదుపు ఖాతాలో ఉన్న డబ్బుపై వచ్చే వడ్డీని సేవింగ్స్ డిపాజిట్ రేటు అంటారు. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ అనేది ఐదు సంవత్సరాలలో మెచ్యూరిటీ చెందే ఏకమొత్తం పెట్టుబడి పథకం. పెట్టుబడిదారులు కోరుకుంటే ఈ కాలాన్ని మూడు సంవత్సరాలు పొడిగించే అవకాశం ఉంది. కిసాన్ వికాస్ పత్ర కూడా ఏకమొత్తం పెట్టుబడి, 124 నెలల పరిపక్వత వ్యవధిని కలిగి ఉంటుంది. సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకాలు దీర్ఘకాలిక పెట్టుబడిని ప్రోత్సహిస్తాయి. సంవత్సరానికి గరిష్టంగా లక్షన్నర రూపాయల వరకు పెట్టుబడి పెట్టడానికి అవకాశం ఉంది. సుకన్య సమృద్ధి ఖాతాను ఆడపిల్ల పేరు మీద తెరవవచ్చు. అలాగే పీపీఎఫ్ ఖాతాను ఎవరైనా తెరవవచ్చు.



## గోల్డ్ మరో ఆల్‌టైం రికార్డు

పసిడి ధరలు సరికొత్త జీవితకాల రికార్డు గరిష్ఠానికి ఎగబాకాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత బంగారం 10 గ్రాముల ధర శుక్రవారం రూ.1,100 పెరిగి రూ.92,150కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛత లోహం కూడా అదే స్థాయిలో పెరిగి రూ.91,700కి చేరుకుంది. గోల్డ్ రేట్లు పెరగడం వరుసగా ఇది మూడో రోజు. కిలో వెండి సైతం రూ.1,300 పెరుగుదలతో రూ.1,03,000 ధర పలికింది. అంతర్జాతీయంగా వీటి ధరలు పెరగడం ఇందుకు ప్రధాన కారణం. ఇంటర్నేషనల్ స్పాట్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ 3,086.08 డాలర్లకు చేరగా.. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్టు రేటు సరికొత్త రికార్డు గరిష్ఠం 3,124.40 డాలర్లకు ఎగబాకింది. స్పాట్ సిల్వర్ 34.42 డాలర్లకు పెరగగా.. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్ కాంట్రాక్టు రేటు 35.33 డాలర్లకు చేరింది. 2024-25లో గోల్డ్ 35 శాతం అప్: ఈ ఆర్థిక సంవత్సరం తొలి రోజున (2024 ఏప్రిల్ 1) రూ.68,420 పలికిన 10 గ్రాముల బంగారం.. గడిచిన ఏడాది కాలం లో రూ.23,730 (35 శాతం) పెరిగింది. ఫెడ్ రేట్ల తగ్గింపు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతోపాటు తాజాగా ట్రంప్ సుంకాలు గోల్డ్ ర్యాలీకి కారణమయ్యాయి. ట్రంప్ సుంకాలతో ముమ్మందు ఆర్థిక అనిశ్చితులు మరింత తీవ్రతరమయ్యే అవకాశాలున్నాయి. ఇందుకుతోడు, అమెరికా మళ్లీ ఆర్థిక మాంద్యంలోకి జారుకోవచ్చన్న అంచనాలూ ఉన్నాయి. ఇదే గనక జరిగితే, బంగారం, వెండి ధరలు మరింత ఎగబాకడం ఖాయమని బులియన్ విశ్లేషకులు అంటున్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఔన్స్ గోల్డ్ 3,300 డాలర్లకు చేరుకోవచ్చన్న అంచనాలున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ 3,300 డాలర్లకు చేరితే, దేశీయంగా తులం మేలిమి బంగారం రూ.లక్ష దాటే అవకాశాలున్నాయి.

## విస్తరణ బాటలో పాపయిస్




జుబిలెంట్ ఫుడ్‌వర్క్స్ లిమిటెడ్ నిర్వహణలోని అంతర్జాతీయ ఫ్రైడ్ చికెన్ బ్రాండ్ పొపయిస్.. హైదరాబాద్ సహా దేశీయంగా తన కార్యకలాపాలు విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. శుక్రవారం నాడిక్కడ కొత్త స్టోర్‌ను ప్రారంభించిన సందర్భంగా పొపయిస్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ పాండే మాట్లాడుతూ.. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా 20కి పైగా నగరాల్లో స్టోర్లను నిర్వహిస్తోందని చెప్పారు. కార్యకలాపాల విస్తరణలో భాగంగా తాజాగా హైదరాబాద్‌లో కొత్త స్టోర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పొపయిస్ ఇప్పటికే ఇక్కడ రెండు స్టోర్లను నిర్వహిస్తోంది. కాగా వచ్చే ఏడాదిన్నర కాలంలో ఈ స్టోర్ల సంఖ్యను 10కి చేర్చాలని చూస్తున్నట్లు పాండే వెల్లడించారు. మరోవైపు దేశవ్యాప్తంగా పొపయిస్ 61 స్టోర్లను నిర్వహిస్తుండగా వచ్చే ఏడాది కాలంలో వీటి సంఖ్యను 100కి చేర్చాలని చూస్తున్నట్లు చెప్పారు. రవాణా సదుపాయాలు మెరుగుపడిన తర్వాత విజయవాడ, విశాఖపట్నం నగరాలకు విస్తరించాలని చూస్తున్నట్లు పాండే చెప్పారు.

## ఎక్స్‌ను అమ్మేసిన ఎలోన్ మస్క్

ఎలోన్ మస్క్ తన సోషల్ మీడియా వేదిక ఎక్స్ ను అమ్మేశారు. అది కూడా తన సొంత ఎక్స్‌ఎఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీకే రూ.2.82లక్షల కోట్లకు విక్రయించారని ఆయన శుక్రవారం ప్రకటించారు. ఇక నుండి రెండు కంపెనీలు ప్రైవేట్‌గా నిర్వహించబడనున్నాయి. అంటే వారు తమ ఆర్థిక విషయాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం లేదు. ఈ చర్య "ఎక్స్‌ఎఐ యొక్క అధునాతన ఎక్స్ సామర్థ్యం, నైపుణ్యాన్ని ఎక్స్ యొక్క భారీ పరిధితో కలపడం ద్వారా అపారమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుంది" అని మస్క్ ఎక్స్ లో ఒక పోస్ట్‌లో అన్నారు. ఎక్స్‌ఎఐ విలువ రూ.6.84లక్షల కోట్లుగా అంచనా వేస్తుందని ఆయన అన్నారు. టెస్లా, స్పేస్‌ఎక్స్ సిఈఓగా, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సలహాదారుగా పనిచేస్తున్న మస్క్, 2022లో ట్విట్టర్ అని పిలిచిన సోషల్ మీడియా వేదికను కొనుగోలు చేశారు. అందులో పనిచేసే సిబ్బందిని తొలగించి, దానికి ఎక్స్ అని పేరు మార్చి ద్వేషపూరిత ప్రసంగం, తప్పుడు సమాచారం, వినియోగదారు ధృవీకరణ వంటి దాని విధానాలను మార్చారు. ఒక సంవత్సరం తర్వాత ఎక్స్‌ఎఐని ప్రారంభించారు.

# జాతీయం – అంతర్జాతీయం

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ పెంపు రూ.6,614కోట్ల అదనపు భారం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కరువు భత్యాన్ని (డిఎ) 2 శాతం మేర పెంచింది. అలాగే పెన్షనర్లకు డియర్‌నెస్ రిలీఫ్ ( డీఆర్) ను పెంచింది. ఈ మేరకు ప్రధాని మోడీ నేతృత్వం లో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్వనీ వై ష్ణవ్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. జనవరి 1 నుంచి పెరిగిన డీఎ వర్తిస్తుంద ని తెలిపారు. డీఎ సవరణ తరువాత డీఏ మొత్తం బేసిక్ శాలరీలో 53 శాతం నుంచి 55 శాతానికి పెరగనుంది. దీంతో ఆ మేర ఉద్యోగుల వేతనం పెరగనుంది. డీఏ పెంపుతో 48.66 లక్షల మం ది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 66.55 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం కలగనుంది. చివరగా గత ఏడాది జులైలో డీఏను 50 శాతం నుంచి 53 శాతానికి పెంచారు. ఏటా రెండుసార్లు




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ ను సవరిస్తూ ఉంటారు. పెరుగుతున్న ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ అందజేస్తారు. ఇది జనవరి, జులై నెలల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి అక్టోబరులో కేంద్రం ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా, బకాయిలతో కలిపి జనవరి, జులై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్సూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకోవడం పరిపాటిగా వస్తోంది. కేంద్రం డీఏను పెంచిన నేపథ్యంలో రాష్ట్రాలు కూడా తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది. డిఏ, డీఆర్ పెంపువల్ల ఏటా ప్రభుత్వ ఖజానాపై రూ. 6614.04 కోట్లవరకు భారం పడుతోంది. ఏడో వేతన సంఘం సిఫార్సుల మేరకు ఈ పెంపు.

## ఖాట్మండులో రాచరికవాదులు, పోలీసుల మధ్య ఘర్షణ..



నేపాల్‌లోని ఖాట్మండులో రాచరిక అనుకూల వాదులకు, పోలీసులక మధ్య శుక్రవారం ఘర్షణ వాతావరణం నెలకొంది. నిరసనలో రాచరికవాదులు రాళ్లు రువ్వడం, ఓ రాజకీయ పార్టీ కార్యాలయాన్ని తగులబెట్టడం, దుకాణాలు లూటీ చేయడం, వాహనాలను తగులబెట్టడం వంటివి చేశారు. ఈ ఘర్షణలో ఇద్దరు చనిపోయారు, 30 మందికి గాయాలయ్యాయి. దాంతో జిల్లా అధికారులు ఐదుగంటల కర్ఫ్యూ విధించారు. ఈ కర్ఫ్యూ రాత్రి 10 వరకు ఉంటుంది. ఖాట్మండుకు చెందిన సబిన్ మహర్జన్(29) బుల్లెట్ గాయానికి గురై ఆసుపత్రిలో చనిపోయాడు. అవెన్యూస్ టెలివిజన్‌కు చెందిన ఓ ఫోటో జర్నలిస్ట్ సురేశ్ రజక్ టింకూన్ ప్రాంతంలో ఓ బిల్డింగ్ మీద నుంచి వీడియో షూట్ చేస్తుండగా, ఆ బిల్డింగ్ నుంచి పోలీసుల టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారని తలచి నిరసనకారులు ఆ బిల్డింగ్‌కు నిప్పు పెట్టారు. దాంతో ఆ బిల్డింగ్ నిప్పుల్లో చిక్కుకోగా ఫోటో జర్నలిస్ట్ సురేశ్ రజక్ కూడా కాలి చనిపోయాడు. తర్వాత పోలీసులు ఆ బిల్డింగ్ నాలుగో అంతస్తులో ఓ కాలిన శరీరాన్ని కనుగొన్నారు. అయితే అది సురేశ్‌దేనా అన్నది అధికారులు ఇంకా ధ్రువీకరించాల్సి ఉంది. నిరసనకారులు బనేశ్వర్‌లోని సిపిఎన్ యూనిఫైడ్ సోషలిస్ట్స్ పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఖాట్మండులోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. టికెట్ ఉంటేనే విమానాశ్రయానికి అనుమతిస్తున్నారు. నిరసనకారులు టింకునె ప్రాంతంలో మాజీ రాజు జ్ఞానేంద్ర షా, జాతీయ జెండా పట్టుకుని నిరసనలు చేపట్టారు. 'రాజా రండి, దేశాన్ని కాపాడండి... అవినీతి ప్రభుత్వం డౌన్ డౌన్.. మాకు రాచరిక ప్రభుత్వమే మళ్లీ కావాలి' అంటూ నినాదాలు చేశారు. ఇదిలావుండగా దేశంలో చెలరేగుతున్న అశాంతి పరిస్థితి చర్చించేందుకు ప్రధాని కె.పి.ఒలి అత్యవసర కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఖాట్మండులో అశాంతి వాతావరణాన్ని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఖండించింది. నేపాల్‌లో 2008లో 240 ఏళ్ల రాచరిక పాలనకు ఉద్వాసన పలికారు. అక్కడి హిందూ రాజ్యాన్ని సెక్యులర్, ఫెడరల్, డెమొక్రటిక్ రిపబ్లిక్‌గా ప్రకటించారు. సిపిఎన్ మావోయిస్ట్ సెంటర్ చీఫ్ పుష్పకమల్ దహాల్ ప్రచండ ఓ ర్యాలీలో ప్రసంగిస్తూ రాచరిక అనుకూల శక్తులను విమర్శించారు.

## కులాన్ క్రమాపై మరో రెండు కేసులు నమోదు



స్టాండప్ కమెడియన్ కులాన్ క్రమాపై మహారాష్ట్రలో కేసుల పర్వం కొనసాగుతుంది. ఖార్ పోలీసులు మొత్తం మూడు కేసుల నమోదు చేశారు. జల్గాన్ పీఎస్‌లో ఒక్కటి, ముంబయి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు నమోదు అయ్యాయి. దీంతో విచారణకు హాజరకావాలని కునాల్‌కు పోలీసులు నోటీసులు కూడా జారీ చేశారు. ఈనెల 31నవిచారణకు హాజరకావాలని పోలీసులు తెలుపగా..ఏప్రిల్ 3న విచారణకు హాజరవుతానని కునాల్ కోరాగా..ఆయన విజ్ఞప్తిని పోలీసులు తోసిపుచ్చారు. దీంతో ముందస్తు బెయిల్ కోసం మద్రాసు కోర్టును కునాల్ ఆశ్రయించారు. వాదనలు విన్న కోర్టు కునాల్ క్రమాకు బెయిల్ మంజూరు చేసింది. కొన్ని రోజుల క్రితం యూనికాంటినెంటల్ హోటల్‌లోని హాబిటాట్ కామెడీ క్లబ్‌లో కునాల్ కమ్రా షో జరిగింది. ఈ షోలో ఏక్‌నాథ్ శిందేపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలపై వివాదం రాజుకుంది. శివసేన పార్టీశ్రేణులు కునాల్ తీరును నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. సదరు హోటల్ లోకి ప్రవేశించి దాడులు చేసి..ఫర్నిచర్స్ ధ్వంసం చేశారు ఆ పార్టీశ్రేణులు. అంతేకాకుండా కమెడియన్‌పై పలువురు శివసేన ఎమ్మెల్యేలు పలు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణకు రావాలని కునాల్ కమ్రాకు నోటీసులు పంపించారు.

## ప్రపంచ వాణిజ్య సంస్థకు ట్రంప్ షాక్




ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్లుటీవో)కు అమెరికా నుంచి వెళ్లే నిధులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కత్తెర వేశారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్లవార్తా సంస్థ వెల్లడించింది. ట్రంప్ కార్యవర్గం అనుసరిస్తున్న వ్యాపార రక్షణాత్మక వైఖరిని మరింత బలోపేతం చేసుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. ట్రంప్ అధికారం లోకి వచ్చింది మొదలు ప్రపంచ స్థాయి వేదికల నుంచి అమెరికాను పక్కకు తప్పిస్తున్నారు.

ఈ క్రమంలో ఆయన ఇప్పటికే ప్రపంచ ఆరోగ్యసంస్థ నుంచి అమెరికా వైదొలిగినట్టు ప్రకటించారు. తాజాగా డబ్లుటీవోకు నిధులను నిలిపివేశారు. దీంతోపాటు అనేక దేశాలకు అందించే విదేశీ సాయాన్ని కూడా నిలిపివేశారు. వాస్తవానికి 2019 లోనే ట్రంప్ డబ్లుటీవోను బలహీనపర్చారు. నాడు ఆ సంస్థలో న్యాయమూర్తుల నియామకాలను ఆయన నిలిపివేశారు. దీంతో ఆ సంస్థ వివాద పరిష్కార వేదిక విభాగం బలహీనపడిపోయింది. ఇది తరచూ తన పరిధిని దాటి మరీ తీర్పులు ఇస్తోందని ఎప్పటినుంచో వాషింగ్టన్ ఆరోపిస్తోంది. 2024లో డబ్లుటివో నిర్వహణకు 232 మిలియన్ డాలర్లు ఖర్చయ్యాయి. ప్రపంచ వాణిజ్యం ప్రతిదేశం వాటా ఆధారంగా ఈ సంస్థకు నిధులు సమకూరుస్తారు. ఇక అమెరికా నుంచి దీనికి దాదాపు 11 శాతం అందుతాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన అదనపు సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానున్నాయి. మరోవైపు ఈ వారమే అమెరికా దిగుమతి చేసుకునే కార్లపై 25 శాతం సుంకాలను ప్రకటించారు.

ఈ నేపథ్యంలో ఆయన అమెరికాను డబ్లుటీవో నుంచి పక్కకు తెస్తారనే ప్రచారం జోరందుకొంది. అక్టోబర్ 2 నుంచి ట్రంప్ లిబరేషన్ డే అని అభివర్ణిస్తున్నారు. కొత్త పన్నుల నుంచి అమెరికా ప్రభుత్వానికి 100 బిలియన్ డాలర్ల ఆదాయం రానుందని శ్వేతసౌధం వర్గాలు అంచనా వేశాయి. కాకపోతే ఈ నిర్ణయాలు ప్రపంచ పంపిణీ వ్యవస్థలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అమెరికా నిర్ణయాలను డబ్లుటీవోలో సవాలు చేస్తామని చైనా వెల్లడించింది.

## వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరగలేదు

కోల్‌కతా : దేశవ్యాప్తంగా సంచలనాన్ని రేపిన కోల్‌కతా ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలి హత్యాచార కేసుకు సంబంధించి %ొ%. కోల్‌కతా హైకోర్టుకు సిబిఐ శుక్రవారం నివేదికనిచ్చింది. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని ఓ వైపు చెబుతూనే %ొ% మరోవైపు వైద్యురాలిపై సామూహిక హత్యాచారం జరిగిందన్న వాదనను తోసిపుచ్చింది. సిబిఐ డిప్యూటీ సొలిసిటర్ జనరల్ రాజ్‌దీప్ మజుందార్ శుక్రవారం జస్టిస్ తీర్థంకర్ ఘోష్‌తో మాట్లాడుతూ... ఆగస్టు 9, 2024 న సామూహిక అత్యాచార ఘటన స్థలంలో అందుబాటులో ఉన్న డీఎన్ఏ శాంపిల్స్ తో టెస్టులు నిర్వహించామన్నారు. దాదాపు 14 మంది వైద్యుల బృందం ఈ టెస్ట్ ఫలితాలను పరిశీలించిందని తెలిపారు. సామూహిక అత్యాచారం జరిగినట్లు ఆధారాలేవని వైద్యుల బృందం




నిర్ధారించిందని చెప్పారు. డీఎన్ ఏ ఆధారంగా దోషి సంజరు రాయ్ ప్రమేయం మాత్రమే ఉంది అని సిబిఐ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు.. బాధిత కుటుంబానికి ముందుగా సమాచారం ఇచ్చిన ఆస్పత్రి మహిళా అసిస్టెంట్‌ను సిబిఐ విచారించలేదని వైద్యురాలి కుటుంబం తరఫు న్యాయవాది సుదీప్త మైత్రా కోర్టుకు తెలియజేశారు. ఈ వాదనలు ఖండించిన సిబిఐ ఆమెను ఇప్పటికే విచారించినట్లు తెలిపింది. దర్యాప్తునకు ఇంత సమయం ఎందుకు పడుతోంది ? అనే దానిపై కోర్టుకు నివేదికను సమర్పించాలని మైత్రా కోరారు. ఈ కేసుకు సంబంధించి కోల్‌కతా పోలీసులు ప్రాథమికంగా రూపొందించిన కేసు డైరీతో పాటు ఇప్పటివరకు విచారించిన వ్యక్తుల జాబితాను సమర్పించాలని సిబిఐకి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణ ఏప్రిల్ 23 తేదీకి వాయిదా వేసింది.

## ఆశా వర్కర్ల వేతనాలు పెంచేదిలేదు



న్యూఢిల్లీ: ఆశా వర్కర్ల వేతనాలను పెంచలేమని కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా పునరుద్ఘాటించారు. లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ సభ్యుడు ధర్మేంద్ర యాదవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా జె.పి. నడ్డా తన మునుపటి వైఖరిని పునరుద్ఘాటించారు. 'ఆయుష్మాన్ భారత్ పథకంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, సహాయకులు, కుటుంబాలు ఉన్నారు. ప్రధానమంత్రి జీవన్ భీమా యోజనలో కూడా సభ్యులుగా ఉన్నారు. దీని ద్వారా వారి సామాజిక భద్రతను నిర్ధారించారు. ఎన్ఎంహెచ్ మిషన్ స్టీరింగ్ గ్రూప్ వారి స్టైపెండ్‌లను ఎప్పటికప్పుడు పెంచుతుంది. ఈ చర్య భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది' అని జె.పి.నడ్డా అన్నారు. అంతకుముందు ఆశా వర్కర్ల వేతనాలు పెంచడాన్ని పరిశీలిస్తున్నామని జె.పి. నడ్డా రాజ్యసభలో చెప్పారు. తర్వాత, 'ఆశా వర్కర్ల వేతనాలు త్వరలో పెంచుతామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని' కేరళలోని కొన్ని మీడియా కథనాలు నివేదించాయి. అయితే ఇప్పట్లో వేతనాలు పెంచలేమని ఆరోగ్య మంత్రి పార్లమెంటులో ప్రకటించారు.

## షెకావతి యూనివర్సిటీని ఆర్ఎస్ఎస్ పాఠశాలగా చేయొద్దు

రాజస్థాన్: షెకావతి విశ్వవిద్యాలయాన్ని ఆర్ఎస్ఎస్ పాఠశాలగా చేయాలని బిజెపి కోరుతోందని, దీనికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులపై పోలీసులు దాడి చేశారు. రాజస్థాన్ సికార్‌లోని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ షెకావతి విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవ వేడుకలో నిరసన తెలిపిన విద్యార్థుల జుట్టు పట్టుకుని, వారిని తన్నుకుంటూ వేదిక హాల్ నుండి బయటకు పంపారు. తరువాత నలుగురు విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి మహామండలేశ్వర్ స్వామి కైలాసానంద గిరిని ఆహ్వానించినందుకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ జాఖడ్ మాట్లాడుతూ... విశ్వవిద్యాలయ పరిపాలనపై తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత విశ్వవిద్యాలయ [illegible]



గవర్నర్ లనును మాత్రమే ముఖ్య అతిథులుగా ఆహ్వానించే సంప్రదాయాన్ని వైస్ ఛాన్సలర్ ఉల్లంఘించారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ వ్యక్తులను ఆహ్వానించి, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని స్థాపించడానికి యత్నిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్య అతిథిగా ఆహ్వానించడానికి మహామండలేశ్వర్ కైలాసానంద గిరి గల అర్హతల ఏమిటని ప్రశ్నించారు. విద్యకు, సమాజానికి ఆయన చేసిన ప్రత్యేక కృషి ఏమిటని ప్రశ్నించారు. ధ్యానం, ఆధ్యాత్మికతకు మాత్రమే పరిమితమైన వ్యక్తిని విద్యా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేయడం ఎంతవరకు సముచితమని వారు ఆగ్రహించారు. రెండు రోజుల ముందే తాము ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించి, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ దిష్టిబొమ్మను కూడా దహనం చేశామని పేర్కొన్నారు. మహామండలేశ్వర్ అతిథిగా వస్తే ఆందోళన తప్పదని ముందే హెచ్చరించమని తెలిపారు.

## మోడీ ప్రభుత్వం..

### బిలియనీర్ల స్నేహితులకు రూ.16 లక్షల కోట్ల రుణమాఫీ

న్యూఢిల్లీ : బిజెపి ప్రభుత్వం ఆర్థిక దుర్వినియోగానికి పాల్పడిందని లోక్‌సభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. తన బిలియనీర్ల స్నేహితులకు మోడీ ప్రభుత్వం 16 లక్షల కోట్ల రూపాయలను రుణమాఫీ చేసిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ విషయంపై రాహుల్ తాజాగా ఎక్స్ పోస్టు చేశారు. 'బిజెపి ప్రభుత్వం తన బిలియనీర్ స్నేహితులకు రూ. 16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసింది. ఆశ్రితవాదం, నియంత్రణా దుర్వినియోగం కలిసి.. భారతదేశ బ్యాంకింగ్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది. దీనివల్ల జూనియర్ బ్యాంకింగ్ ఉద్యోగులపై ఈ ప్రభావం పడుతుంది. వారిపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో వారు తీవ్రమైన పరిణామాలకు లోనవుతున్నారు' అని రాహుల్ శనివారం ఎక్స్ పోస్టులో మండిపడ్డారు. ఈ సందర్భంగా తనకు కలిసిన ఐసిఐసిఐ బ్యాంకు ఉద్యోగుల ప్రతినిధి బృందం సభ్యులు చెప్పిన ఆవేదనను ఆయన ప్రస్తావించారు. ఇటీవల పార్లమెంటులో 782 మంది ఐసిఐసిఐ బ్యాంకు ఉద్యోగులు తనని పార్లమెంటులో కలిసి.. అనైతిక రుణాల్ని మంజూరు చేసినందుకు, వాటికి అవలంబించిన పద్ధతులను బహిర్గతం చేసినందుకు బ్యాంకు ఉద్యోగులపై ప్రతీకార చర్యలుగా బలవంతపు బదిలీలు, వేధింపులకు గురిచేస్తున్నట్లు వారి అనుభవాలను తనకి చెప్పినట్లు రాహుల్ పేర్కొన్నారు. [illegible] బ్యాంకు ఉద్యోగుల




అనుభవాలు ఆందోళనకు గురిచేస్తున్నాయని రాహుల్ అన్నారు. ఇలాంటి ఒత్తిడికి తట్టుకోలేక ఇద్దరు ఉద్యోగులు ఆత్మహత్యకు పాల్పడేందుకు దారితీసిందని రాహుల్ చెప్పారు. ఈ సమస్య కేవలం ఐసిఐసిఐ బ్యాంకుకు మాత్రమే కాదు.. అనేకమంది బ్యాంకింగ్ నిపుణులను ప్రభావితం చేసింది. ఆర్థిక దుర్వినియోగానికి పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వం ఉద్యోగుల ప్రాణాల్ని బలితీసుకుంటుంది. ఇది దేశవ్యాప్తంగా వేలాది మంది నిజాయితీపరులైన నిపుణులను ప్రభావితం చేసే అత్యంత ఆందోళనకరమైన విషయం. బ్యాంకు ఉద్యోగుల అంశాన్ని పరిగణనలోకి తీసుకుని వారు పని ప్రదేశంలో ఎదుర్కొంటున్న వేధింపులు, దోపిడికి వ్యతిరేకంగా పోరాడటానికి ప్రతిజ్ఞబూనుతున్నట్లు రాహుల్ తెలిపారు. శ్రామిక తరగతి నిపుణులకు న్యాయం కోసం పోరాడటానికి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తీసుకుని పోరాడుతుందని రాహుల్ పేర్కొన్నారు.

## ఆక్రమించండి

[illegible] ఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్)ను దేశ రక్షణ మంత్రి [illegible] ప్రదేశాలను ఆక్రమించాలని కాట్ ఆదేశాలో [illegible] చేస్తున్నారని వ్యాఖ్యానించారు. [illegible] దీని ద్వారా తెలుసుకోవాలని ప్రపంచ దేశాలను ఆయన కోరారు. [illegible] ట్రంప్, రక్షణ అధినేత పుతిన్‌తో ఫోన్‌లో జరిపిన [illegible] యుద్ధాన్ని విరమింప చేయడంలో భాగంగా ఇంధన మౌలిక [illegible] దాడులు నిలిపేలా చూడాలని అమెరికా [illegible] ఈ రెండు రంగాల [illegible] ట్రంప్ సూచించారు. దీనికి పుతిన్ [illegible] ఇది తొలి అడుగు అని అమెరికా అధ్యక్ష [illegible] సముద్రంలో దాడుల విరమణకు, తర్వాత [illegible] పూర్తిగా యుద్ధం అంతానికి ఇది దో[illegible]

## పెనువిపత్తులో పార్కులో ప్రసవం..!

[illegible] పెను విపత్తు మహా భూకంపం మయన్మార్–థాయ్ లాండ్‌లను కుదిపేసింది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని [illegible] జనాలు రోడ్లపై పరుగులు తీశారు. కొందరికి ఏం జరిగిందో తెలిసే లోపే మృత్యు ఒడిలోకి చేరుకున్నారు. [illegible] చులాలాంగ్‌కార్న్ మెమోరియల్ ఆస్పత్రుల్లోని రోగులను [illegible] మహిళకు పురిటి నొప్పులు వచ్చాయి. దాంతో [illegible] ఆ పార్క్‌లో ఉన్న రోగులందరికీ వైద్య సహాయాలు [illegible] ఇప్పుడు దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# రహదారుల అభివృద్ధికి స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా డబుల్ రోడ్డు

తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే ఉన్న రహదారులను విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. కొత్తగా రోడ్ల నిర్మాణం కూడా చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రాలను కలుపుతూ డబులు రోడ్లు నిర్మిస్తామని రేవంత్ సర్కార్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా డబుల్ రోడ్డు నిర్మాణానికి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే రిక్వెస్ట్‌కు స్పందించిన సీఎం రేవంత్ వెంటనే నిధులు కూడా మంజురూ చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా



కలిశారు. ఈ సందర్భంగా దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన రేవంత్‌రెడ్డి.. అక్కడ వర్సిటీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. స్థల పరిశీలనకు దుబ్బాక వెళ్లాలని సీఎంవో అధికారులను ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా హబ్సీపూర్-లచ్చపేట్ మధ్య ఎప్పట్నుంచో డబుల్ రోడ్డు నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. దీనిపై కూడా సీఎంతో చర్చించారు. అక్కడ డబుల్ రోడ్డు నిర్మాణం చేపడితే చాలా పల్లెలలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి సీఎం దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి డబుల్ రోడ్డు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు రూ.35 కోట్లు నిధులు మంజూరు చేశారు. హామ్ మోడల్‌లో ఆ రోడ్డును అభివృద్ధి చేస్తామని అధికారులు తెలిపారు. తాము అడిగిన వెంటనే స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డికి దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కాగా, గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులను హామ్ విధానంలో నిర్మిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. ఆ రహదారులకు ట్యాక్స్ వసూలు చేయబోమని అన్నారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి మండలం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు వేయనున్నట్లు చెప్పారు. రహదారుల ద్వారానే అభివృద్ధి జరుగుతుందని.. రోడ్ల విస్తరణపై తమ ప్రభుత్వ స్పెషల్ ఫోకస్ పెట్టిందని వెల్లడించారు.

వారిని పట్టించుకోవద్దు.. సీఎం రేవంత్ హాట్ కామెంట్స్

తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. ఇవాళ(శనివారం) కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆశావాహుల ఎదురుచూపు!

-మొదటిపేజీ తరువాయి

భారీగా ప్రక్షాళనకు అడుగులు పడుతున్నాయంట.. 18 మంది సభ్యులు ఉండాల్సిన తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఆ ఆరు పదవుల కోసం చాలా మంది నేతలే రేసులో కనిపిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నాయి. గత కొంత కాలంగా కేబినెట్ విస్తరణ అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం పలు దఫాలుగా చర్చలు జరుపుతూనే ఉంది. కొత్తగా వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ కూడా రాష్ట్రంలోని కీలక నేతలతో వ్యక్తిగతంగా భేటీ అవుతూ.. పరిస్థితులపై ఆరా తీస్తున్నారంట. దీంతో.. మంత్రివర్గ విస్తరణ విషయంలో అధిష్ఠానం ఓ నిర్ణయానికి వచ్చిందని చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న కేబినెట్ బెర్త్‌లు ఎవరెవరికి కేటాయించాలన్న దానిపై హైకమాండ్ ఓ నిర్ణయానికి వచ్చిందంటున్నారు. ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేయడంతో పాటు ఇప్పుడున్న మంత్రుల శాఖలను కూడా మార్చే దిశగా కసరత్తు జరుగుతున్నట్లు చెప్తున్నారు. పనితీరు ఆధారంగా కాంగ్రెస్ హైకమాండ్ మంత్రుల శాఖల మార్పులు చేర్పులు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తనకు ఇచ్చిన శాఖలపై సీనియర్ నాయకుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం చాలాకాలంగా కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తోంది. ఉత్తమ్ దగ్గరున్న పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖలు వేరొకరికి ఇచ్చి.. వేరే కీలక శాఖలను ఆయనకు ఇచ్చే దిశగా చర్చలు జరుగుతున్నాయంట. అటు మరో సీనియర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తన శాఖ పట్ల అసంతృప్తిగా ఉన్నారంట. కోమటిరెడ్డి తన సీనియార్టీతో పనులు పరుగులు పెట్టించాలని చూస్తున్నా ఆయన నిర్వహిస్తున్న ఆర్ అండ్ బి శాఖలో అధికారులు సహకరించడం లేదన్న అభిప్రాయంలో ఉన్నారంట. అందుకే ఆయన కూడా తన శాఖను మార్చమని కోరుతున్నారన్న టాక్ వినిపిస్తుంది. మరోవైపు తెలంగాణలో ఎక్సైజ్ శాఖ పనితీరుపైనా ప్రభుత్వ, పార్టీ పెద్దలు అసంతృప్తితో ఉన్నారంటున్నారు.. ఆ శాఖను చూస్తున్న జూపల్లి కృష్ణారావు దగ్గరున్న ఎక్సైజ్ శాఖను మరొకరికి ఇచ్చే ఛాన్స్ ఉందంటున్నారు. అలాగే ఇప్పుడు మంత్రుల దగ్గర అదనంగా ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నారంట. ప్రస్తుతానికి కేబినెట్‌లోకి నలుగురినే తీసుకోవచ్చంటున్నాయి ఏఐసీసీ వర్గాలు. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి దగ్గరున్న హోంమంత్రి పదవి సుదర్శన్‌రెడ్డికి దక్కొచ్చంటూ ఢిల్లీ నుంచి లీక్‌లు వస్తున్నాయి. పార్టీలో సీనియర్ కావడం, వివాదరహితుడిగాఉన్న పేరు, గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండడంతో హైకమాండ్ ఆయన వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. మరి మంత్రి వర్గ విస్తరణపై ఎప్పుడు క్లారిటీ వస్తుందో?? శాఖల మార్పులు చేర్పులు ఎలా జరుగుతాయో కాని.. ఈ విస్తరణ తర్వాత కూడా రెండు కేబినెట్ పోస్టులను ఖాళీగా ఉంచే ఛాన్స్ ఉందంటున్నారు.

# భారీగా పెరుగుతున్న ఇళ్ల అద్దెలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. హైదరాబాద్.. తెలంగాణ రాజధాని. విశ్వనగరంగా గుర్తింపు పొందింది. పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించడంతో ఇక్కడికి కంపెనీలు క్యూ కడుతున్నాయి. దీంతో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఉద్యోగులు హైదరాబాద్‌లో స్థిరపడుతున్నారు. కొందరు అద్దెకు ఉంటుండగా, కొందరు ఇళ్ల కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లు మరియు ఉన్నత స్థాయి రెసిడెన్షియల్ ప్రాంతాలైన గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా, హైదరాబాద్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల ధరలు స్థిరంగా పెరుగుతున్నాయి. 2024లో ఒక స్క్వేర్ ఫీట్ ధర సగటున రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఉండగా, 2025 నాటికి ఇది కొన్ని ప్రాంతాల్లో రూ.11 వేల నుంచి రూ.12,500 దాటింది. దీనికి ప్రధాన కారణాలు ఐటీ రంగ విస్తరణ, మెరుగైన మౌలిక సదుపాయాలు, నగరంలోకి వలస వచ్చే జనాభా పెరుగుదల. అద్దెల విషయానికొస్తే, హైదరాబాద్‌లో అద్దె ధరలు కూడా పెరిగినప్పటికీ, ఇళ్ల ధరలతో పోలిస్తే అవి నిష్పత్తిలో తక్కువ వేగంతో పెరుగుతున్నాయి. గచ్చిబౌలిలో 2 ఃఊఐ అపార్ట్‌మెంట్ అద్దె సగటున రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు ఉంటే, అదే ప్రాంతంలో ఇంటి కొనుగోలు ధర రూ.80 లక్షల నుంచి రూ.1.2 కోట్ల వరకు ఉంటోంది. దీని ఫలితంగా, రెంటల్(అద్దె ద్వారా వచ్చే ఆదాయం శాతం) సగటున 4?5% వద్ద ఉంటోంది, ఇది ఇళ్ల ధరల పెరుగుదలతో సమానంగా లేదు. ఈ పరిస్థితి కొనుగోలుదారులకు ఒక సవాలుగా మారుతోంది, ఎందుకంటే అద్దెకు ఇళ్లు తీసుకోవడం కంటే కొనడం ఖరీదైన ఎంపికగా మారింది. అయితే, ఈ ధరల పెరుగుదల నగర ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులకు ఇది ఇప్పటికీ ఆకర్షణీయమైన



ప్రాంతంగా ఉందని సూచిస్తోంది.

అద్దెలు ఇలా..

హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు నగరంలోని ప్రాంతం, సౌకర్యాలు, రియల్ ఎస్టేట్ డిమాండ్ ఆధారంగా మారుతూ ఉంటాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఇళ్ల ధరల వివరాలు ఇలా ఉన్నాయి.

1. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్ (ఐటీ హబ్ ప్రాంతాలు):
స్క్వేర్ ఫీట్ ధర: రూ.8 వేలు ? రూ. 12,500
2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.75 లక్షలు ? రూ. 1.2 కోట్లు
3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ. 1.2 కోట్లు ? రూ. 2 కోట్లు
విల్లాలు (గేటెడ్ కమ్యూనిటీ): రూ. 2.5 కోట్లు ?రూ. 5 కోట్లు
కారణం: ఐటీ కంపెనీల సామీప్యత, మెరుగైన మౌలిక సదుపాయాలు, మెట్రో కనెక్టివిటీ.

2. కొండాపూర్, కూకట్‌పల్లి (ఉప?ప్రాంతాలు):
స్క్వేర్ ఫీట్ ధర: రూ. 6 వేలు ? రూ. 9 వేలు.
2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.60 లక్షలు ? రూ.90 లక్షలు
3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ. 90 లక్షలు ?రూ. 1.5 కోట్లు
కారణం: ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటం, సాపేక్షంగా సరసమైన ధరలు.

3. బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ (ప్రీమియం ప్రాంతాలు):
స్క్వేర్ ఫీట్ ధర: రూ. 12 వేలు ? రూ. 20 వేలు
2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ. 1.5 కోట్లు ? రూ. 2 కోట్లు
3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.2 కోట్లు ? రూ. 3.5 కోట్లు
విల్లాలు/ఇండిపెండెంట్ హౌస్: రూ.5 కోట్లు ? రూ. 15 కోట్లు
కారణం: లగ్జరీ జీవనశైలి, సెలబ్రిటీలు మరియు వ్యాపారవేత్తల నివాసం.

4. ఉప్పల్, ఔఆ నగర్, దిల్‌సుఖ్‌నగర్ (తూర్పు మరియు దక్షిణ హైదరాబాద్):
స్క్వేర్ ఫీట్ ధర: రూ.4,500 ? రూ.7 వేలు
2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.45 లక్షలు ? రూ.70 లక్షలు
3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.70 లక్షలు ? రూ.1 కోటి
కారణం: సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలం, మెట్రో విస్తరణ.

5. నాంపల్లి, అమీర్‌పేట్ (కేంద్ర హైదరాబాద్):
స్క్వేర్ ఫీట్ ధర: రూ.5 వేలు?రూ.8 వేలు
2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.50 లక్షలు ? రూ.80 లక్షలు
3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.80 లక్షలు ? రూ.1.3 కోట్లు
కారణం: వాణిజ్య కేంద్రాలు, రవాణా సౌలభ్యం.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం పెంపొందించుకోవాలి

### ఎంఈఓ సుంకోజు భాస్కర్



వలిగొండ మార్చి29(వుదయం ప్రతినిధి): విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం పెంపొందించుకోవాలని ఎంఈఓ సుంకోజు భాస్కర్ తెలియజేశారు. శనివారం మండలంలోని నాతాళ్ళగూడెం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పేరెంట్, టీచర్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులతో చర్చించి వారి ప్రతిభను పరీక్షించారు. విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రావీణ్యం ఉండడంతో ప్రధానోపాధ్యాయులు కే.శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయుడు ఆనంద్ లను ఆయన అభినందించారు. అలాగే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారి సంఖ్యను పెంచాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలిపె మల్లేశం, కార్యదర్శి ప్రవీణ్, ఏఏపిసి చైర్మన్ ఉద్దగిరి బాలమణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాత్రి 11.45 గంటల వరకూ మెట్రో రైలు పొడిగింపు

హైదరాబాద్ మార్చి 29 : మెట్రో రైలు ప్రయాణికులకు మెట్రో ఎండీ ఎన్‌విఎస్ రెడ్డి శుభవార్త అందించారు. ఇప్పటివరకూ మెట్రో నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆఖరి రైలు రాత్రి 11 గంటల వరకే అందుబాటులో ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సమయాన్ని రాత్రి 11.45 గంటల వరకూ పొడిగిస్తున్నట్లు ఎన్‌విఎస్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించారు. అయితే ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకే ఈ సమయ వేళలు అమలులో ఉ ఒడనున్నాయి. అంతేకాక ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న సూపర్ సేవర్ హాలిడే ఆఫర్ మార్చి 31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు 20 ట్రిప్పుల డబ్బులతో 30 ట్రిప్పులు వెళ్లే ఆఫర్‌ను మరో ఏడాది పొడిగించారు.

## మారనున్న బెల్లంపల్లి

**అదిలాబాద్ :** ఎట్టకేలకు బెల్లంపల్లి కార్మిక క్షేత్రానికి మహర్దశ ఆవరించింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలకు ప్రకటించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాల మంజూరులో బెల్లంపల్లికి చోటు కల్పి ంచారు. దీంతో ఈ ప్రాంత వాసుల్లో సంతో షం వెల్లివెరుస్తోంది. పారిశ్రామిక ప్రాంతం గా పేరుగాంచి భూగర్భ గనుల వెనుకడుగుతో బెల్లంపల్లి ఉనికినీ కోల్పోతుంది. ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరుతో బెల్లంపల్లికి పూర్వ వైభవం రానుంది. నూతనంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరులో బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల నియోజక వర్గాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. రూ. 200 కోట్లతో ఒక్కో పాఠశాల 25 ఎకరాల విస్తీర్ణంలో అత్యున్నతమైన ప్రమాణాలతో భవనాలు ఏర్పాటు చేయనున్నారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాల విద్యా బోధన లభిస్తుంది. భవిష్యత్తులో కేజీ నుంచి పీజీ వరకు ఈ ప్రాంతం పిల్లలకు అత్యున్నతమైన విద్య అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరులో ప్రత్యేక చొర వను కనపరిచినట్లు తెలుస్తుంది. సీఎం రేవం త్‌రెడ్డిని ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు విషయంలో తగిన శ్రద్ధ వహించి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. బెల్లంపల్లిలో పాలిటెక్నిక్ కళాశాల మాత్రమే ఉన్నత విద్యా అవ కాశాలకు ఏకైక మార్గంగా ఉంది. ఎంతోకాలంగా ఈ ప్రాంత ప్రజలు తమ పిల్లల ఉన్న త విద్య కోసం సుదూర ప్రాంతాలకు పంపిస్తున్నారు. లక్షల రూపాయలను కార్పొరేటు కళాశాలలకు ఫీజులు రూపంలో చెల్లిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం అష్టకష్టాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో ఈ ప్రాంత విద్యార్థులు అందిపుచ్చుకోనున్నారు. ఇప్పటి వర కు బెల్లంపల్లి ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ఏ ఎమ్మెల్యే, ప్రభుత్వాన్ని ఒప్పిం చి ఉన్నత విద్య కళాశాలను సాధించిన ఘనత లేదు. బెల్లంపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను సాధించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రికా ర్డును సొంతం చేసుకున్నారు. ఇదే కాకుండా బెల్లంపల్లిలో ఇంజనీరింగ్ కళాశాల కూడా తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఇంజనీరింగ్ కళాశాల ఒకటి అనే విషయం తెలిసిందే. ఇది ఇలా ఉంటే అత్యున్నతమైన విద్య ప్రమాణాలు గల స్కూల్‌ను సాధించడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనంద డోలికల్లో మునిగిపోతున్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుతో బెల్లంపల్లి జాతీయస్థాయిలో విద్య ప్రమాణాల సరసాన నిలువనుంది. ఏది ఏమైనా ఈ ప్రాంత ప్రజల ఊహకందని అత్యున్నతమైన విద్య ప్రమాణాలు గల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కల నెరవేరినట్టయింది. ఈ మేరకు అధికారగ ణం స్కూల్ నిర్మాణం కోసం 25 ఎకరాల స్థల సేకరణలో ఉన్నారు. స్థలం గుర్తింపు ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారని సమాచారం. ఆమోదయోగ్యమైతే త్వరలోనే ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ స్కూల్ ఏర్పాటులో తొలి ఘట్టం సుఖాంతమైనట్టే.

## ఈ సారైనా... హైదరాబాద్ కు చోటిస్తారా...

## ఆరు పోస్టులకు 12 మంది పోటీ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో క్యాబినేట్ విస్తరణ కాకరేపుతున్నది. మంత్రివర్గ విస్తరణపై కసరత్తు పూర్తిచేసిన పార్టీ అధిష్ఠానం.. ఏ క్షణమైనా కొత్త అమాత్యుల జాబితాను విడుదలచేయబోతున్నట్లు అధి కార కాంగ్రెస్ పార్టీలో జోరుగా చర్చ జరుగుతున్నది. దీంతో ఆశావాహుల్లో ఉత్కంఠ రేపుతున్నది. తమ సామాజికవర్గాలకు మంత్రి పదవి కావాలంటూ పలువురు ఎమ్మెల్యేల డిమాండ్లు తెరపైకి రావడం హస్తం పార్టీలో చర్చనీ యాంశంగా మారింది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి టీమ్‌లో ఆరు బెర్తులే ఖాళీగా ఉన్నాయి.. ఆశావాహులు మాత్రం డజన్ మందికి పైగా ఉన్నా రు. క్యాబినెట్ కూర్పు విషయంలో ఇప్పటికే జిల్లా సమీకరణాలు, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకు ని ఓ అంచనాకు వచ్చినా, పార్టీ అధిష్ఠానానికి ఇప్పుడు పరిస్థితి జఠిలంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. తెలంగాణలో 32 లక్షలకు పైగా జనాభా ఉన్న మాదిగ సామాజికవర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఎంపీ, ఎమ్మెల్సీ సీట్లలో అన్యాయం జరిగిందని, మంత్రి వర్గ విస్తరణలోనైనా న్యాయం చేయాలని మాదిగ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే అంశంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలే యాదయ్య, తోట లక్ష్మికాంతరావు లేఖలు రాశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఎస్సీలోని మాల సామాజికవర్గం నుంచి డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క, స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్‌కు పార్టీ అవకాశం కల్పించిన విషయాన్ని మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలు గుర్తుచేస్తున్నారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాల సామాజికవర్గానికి కాకుండా మాదిగలకు ఇవ్వాలని కోరుతున్నారు. అందుకు ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలను స్వయంగా కలిసి విన్నవించాలనే ఆలోచనతో ఉన్నారు. బీసీలకు రెండు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. మున్నూరు కాపు, గొల్ల, కుర్మ సామాజికవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు బెర్తు ఖాయమని ప్రచారం ఉన్న విషయం తెలిసిందే. అయితే ఒక్క శ్రీహరితోనే సరిపెడుతారా? లేక బీసీలో మరొకరికి అవకాశం కల్పిస్తారా? అనేది ప్రశ్నగా మారింది.

# సినిమా



## ఆస్ట్రేలియా టూర్‌లో సమంత బిజీ బిజీ..

టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సమంత ఇప్పుడు సినిమాలు కాస్త తగ్గించింది. మయోసైటిస్ బారిన పడినప్పటి నుండి కూడా సమంత తన పూర్తి దృష్టి ఆరోగ్యంపైనే పెడుతుంది. ఇక వీలున్నప్పుడల్లా విహార యాత్రలకి వెళుతూ రిలాక్స్ అవుతుంది. ఇప్పుడు సమంత ఆస్ట్రేలియా వెకేషన్ ఎంజాయ్ చేస్తుంది. సిడ్నీ వైల్డ్‌లైఫ్ పార్క్‌లో ఓ రోజంతా సరదాగా గడిపిన సామ్, ఆ అద్భుతమైన క్షణాలను కెమెరాలలో బంధించి సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోలలో సమంత క్యాజువల్ డ్రెస్‌లో ఉన్నా మరింత క్యూట్‌గా కనిపిస్తుంది. అయితే సమంత అక్కడి అందమైన ప్రకృతిని , జంతువులని చూస్తూ చాలా మురిసిపోయింది. ఆస్ట్రేలియా వెకేషన్ పిక్స్‌లో సమంత బూడిద రంగు ఫుల్ స్లీవ్ చొక్కా, నీలి రంగు జీన్స్ లో మెరిసింది. కౌబాయ్ క్యాప్ స్పెషల్ అట్రాక్షన్. ఇక తన పోస్ట్‌లో ప్రకృతి, జంతువులు, మంచి వైబ్స్! కంగారూలకు ఆహారం ఇవ్వడం నుంచి నిద్రపోతున్న కోలాల వరకు ఇది చాలా ఆనందమైన సమయం! ఆస్ట్రేలియన్ వన్యప్రాణుల కోసం వారు చేసే అద్భుతమైన పునరావాస పనులన్నింటికీ ఏ బృందానికి అభినందనలు అంటూ సమంత తన పోస్ట్‌లో పేర్కొంది. అయితే సమంత పోస్ట్‌కి ఓ నెటిజన్ ఈ ఫొటోలను ఎవరూ తీశారని అడగగా, దానికి సిడ్నీ టూర్ గైడ్ నయోమి అని సమాధానం ఇచ్చింది. అంటే సమంత వెకేషన్ పిక్స్ తీసింది అక్కడి లోకల్ టూరిస్ట్ గైడ్ అని చెప్పుకొచ్చింది. సమంత రాజ్ డీకే దర్శక ద్వయంలోని రాజ్ నిడుమోరుతో ప్రేమలో ఉందని కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అతనితో కలిసి ఆస్ట్రేలియా టూర్‌కి వెళ్లిందేమో అని నెటిజన్స్ బావిస్తున్నారు. ఇటీవల రాజ్‌తో ఎక్కువగా కనిపిస్తుంది సమంత. రీసెంట్‌గా ఈ జంట ఎంగేజ్మెంట్ కూడా చేసుకుందని, అందుకు సాక్ష్యంగా ఓ డైమండ్ రింగ్ కూడా చూపించారు. గత కొద్ది రోజులుగా వీరిద్దరి గురించి జోరుగా ప్రచారాలు సాగుతున్నా ఇద్దరిలో ఎవరు స్పందించడం లేదు. ఇక సమంత తదుపరి చిత్రం రాజ్–డీకే దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3. ఈ సిరీస్ ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకోగా, ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాజ్–డీకే దర్శకత్వంలోనే 'రక్త బ్రహ్మాండం: ది బ్లడీ కింగ్‌డమ్' అనే వెబ్ సిరీస్ రూపొందుతుండగా, అందులోను సామ్ నటిస్తున్నట్టు తెలుస్తుంది. ఇక సమంత స్వయంగా నిర్మిస్తున్న 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలోనూ ఆమె మెరిసి అలరించనుంది.

## ఆసక్తికరంగా కర్మణ్యే వాధికారస్తే టీజర్...



వర్తమాన నేర ప్రపంచంలో జరుగుతున్న ఘటనల ఆధారంగా వైవిధ్యభరితమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'కర్మణ్యే వాధికారస్తే' ఈ నేర ప్రపంచంలో జరిగే ఉదంతాలను కర్తవ్యమే దైవంగా భావించే ఒక పోలీసు అధికారుల బృందం ఏవిధంగా ఎదుర్కొంది అనేది ఈ సినిమా కథాంశం. అమర్ దీప్ చల్లపల్లి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. డి.ఎస్.ఎస్. దుర్గా ప్రసాద్ దీనిని నిర్మించారు. శత్రు బ్రహ్మాజీ , 'మాస్టర్' మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో పోషించిన ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రలను పృథ్వీ, శివాజీ రాజా, శ్రీసుధా, బెనర్జీ, అజయ్ రత్నం తదితరులు చేశారు. ఐరా దయానంద్ రెడ్డి ఈ చిత్రంతో పరిచయమవుతున్నారు. విశాఖపట్నం, హైదరాబాద్ లలో చిత్రీకరణ జరుపుకున్న 'కర్మణ్యే వాధికారస్తే' చిత్రం ప్రస్తుతం ప్రసాద్ ఫిలిం ల్యాబ్, సారథి స్టూడియోస్ లో నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సన్నద్ధమవుతోంది. తాజాగా ఈ విభిన్నమైన యాక్షన్ ఎంటర్టైనర్ నుంచి విడుదలైన టీజర్ ఉత్కంఠభరితంగా నిలిచి సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. శివకుమార్ పెళ్ళూరు కథ, సంభాషణలు సమకూర్చిన ఈ సినిమాకు గ్యానీ సంగీతం అందించారు.

## గోపీచంద్ కోసం అశోకవనంలో బ్యూటీ



గోపీచంద్ హీరోగా 'ఘాజీ' ఫేమ్ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనుంది. శ్రీనివాస్ చిట్టూరి నిర్మాతగా ఈ చిత్రం ఇటీవల పూజా కార్యక్రమాలతో మొదలైంది. త్వరలోనే రెగ్యులర్ షూట్‌కి వెళ్లనుంది. అయితే ఈ చిత్రం గోపీచంద్ సరసన హీరోయిన్‌గా రితికా నాయక్‌ని ఎంచుకొన్నారు. బుధవారం ఇద్దరిపై ఫొటోషూట్ నిర్వహించారని తెలిసింది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. 'అశోకవనంలో అర్జున కల్యాణం' సినిమాతో అలరించింది రితికి. ఆ తర్వాత ఆమెకు పెద్దగా అవకాశాలు రాలేదు. ఇటీవల మొదలైన వరుణ్ తేజ్ 15 చిత్రంలో కథానాయికగా తీసుకున్నారు. ఈ చిత్రానిక 'కొరియన్ కనకరాజు' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఆ సినిమా మొదలైందో లేదో.. మరో ఛాన్స్ కొట్టేసింది రితికా నాయక్. గోపీచంద్ 33వ సినిమా ఇది. సంకల్ప్ దర్శకత్వంలో చారిత్రక నేపథ్యంతో ఈ సినిమా తెరకెక్కనుందని తెలిసింది. 7వ శతాబ్దంలో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. విజువల్స్, మేకింగ్ విషయంలో సంకల్ప్ ప్రత్యేక దృష్టిని పెడుతున్నారు. తన కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇతర విషయాలు తెలియాల్సి ఉంది.



## బాలయ్య సినిమాకి చిరంజీవితో ప్రమోషన్స్.. ఇదెక్కడి ట్విస్ట్..!

90లలో స్టార్ హీరోలుగా చిరంజీవి, బాలకృష్ణ,నాగార్జున, వెంకటేష్ ఉన్నారు. వారి సినిమాలకి ప్రేక్షకులలో మంచి ఆదరణ ఉండేవి. ముఖ్యంగా మాస్ ఆడియన్స్‌ని చిరు, బాలకృష్ణ ఎక్కువగా అలరించేవారు. సంక్రాంతి సమయంలో ఈ ఇద్దరి హీరోల పోటీ మాములుగా ఉండేది కాదు.అప్పుడు మొదలైన ఈ వార్ 2023 సంక్రాంతికి వీరనరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య వరకు కొనసాగింది. మధ్యలో ఈ ఇద్దరు హీరోలు మధ్య చిన్న చిన్న మనస్పర్థలు వచ్చిన కూడా వ్యక్తిగతంగా వారిద్దరి మధ్య ఇప్పటికీ మంచి రిలేషన్స్ ఉన్నాయి. అయితే అప్పట్లో ఇద్దరి మధ్య పోటీ పీక్స్‌లో ఉన్నా కూడా బాలకృష్ణ సినిమాని చిరంజీవి ప్రచారం చేయడం ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురిచేసింది బాలకృష్ణ కెరీర్‌లో అద్భుత కళాఖండంగా నిలిచిన చిత్రం ఆదిత్య 369.. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో రూపొందిన ఈ చిత్రం అప్పటి ప్రేక్షకులకి సరికొత్త అనుభూతిని పంచింది. అయితే ఈ సినిమా సమయంలో నిర్మాతలు కాస్త అయోమయానికి గురయ్యారట. సినిమాలో కృష్ణకుమార్ పాత్ర ఎవరు పోషించినా ఫర్వాలేదు గానీ శ్రీకృష్ణదేవరాయలుగా బాలయ్య ఒప్పుకోకపోతే ఆపేయాలని నిర్మాతలు అనుకున్నారట. శ్రీకృష్ణదేవరాయలు పాత్రకు యన్టీఆర్ నటవారసుడైన బాలకృష్ణ మాత్రమే న్యాయం చేయగలరని అందరూ భావించి బాలయ్యని అడగ్గానే ఆయన మరోమాట లేకుండా సినిమాను అంగీకరించారు. సినిమా తెరకెక్కి సూపర్ డూపర్ హిట్ అయింది. ఈ సినిమాకి వచ్చిన క్రేజ్‌ని మరింత పెంచేందుకు గాను మెగాస్టార్ చిరంజీవితో ప్రమోషన్ చేస్తే బాగుంటుందనుకుని నిర్మాతలు భావించారు. ఈ క్రమంలో చిరంజీవిని కలిసి విషయం చెప్పగా సరే అన్నారు. ' ఈ సినిమా తెలుగువారికే గర్వకారణం. అందరూ చూసి ఆనందించండి' అంటూ చిరంజీవి ఇచ్చిన పిలుపు సినిమాకు కనకక వర్షం కురిసింది. ఇక ఈ విషయాన్ని అయితే ఇద్దరు హీరోల ఫ్యాన్స్ చాలా గొప్పగా చెప్పుకునే వారు. 34 ఏళ్ళ క్రితం తెలుగు ఇండస్ట్రీని షేక్ చేసిన 'ఆదిత్య 369' సినిమా ఏప్రిల్ 4వ తేదీన రీ రిలీజ్ అవుతోంది. ఈ సినిమాని ఇప్పటి సాంకేతిక హంగులతో మరింత గొప్ప అనుభూతిని అందించేలా ముస్తాబు చేసి ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్లాన్ చేస్తున్నారు.

# కగార్ పేరుతో జరుగుతున్న హత్యలను వెంటనే ఆపాలి

నిర్మల్ మార్చి 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీమార్చి 1 నుండి 30 వరకు రెండు తెలుగు రాష్ట్రాలల్లో మార్చి-8, 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ-విముక్తి) ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కమిటీలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో బాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని టి.ఎన్.జీ.భవన్లో ఘనంగా నిర్వహించారు. బీడి కార్మిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్న కార్యక్రమంలో సంఘం నాయకురాలు పి.సునిత అధ్యక్షతన 2025, మార్చి-29, శనివారం రోజున జరిగిన కార్యక్రమానికి సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ పాల్గొని ప్రసంగించారు. ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతదేశంలో జరుగుతున్న హత్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఆకశంలో సగం, మానవ జాతిలో సగ బాగమైన మహిళలు అన్నిరకాల అసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేత, వివక్షతలను నేటికీ ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత సంవత్సర కాలంగా 300 మందికి పైగా సామాన్య ఆదివాసి మహిళలను, పిల్లలను, యువకులను పొట్టనపెట్టుకుందని, సుమారు 400 మందికి పైగా మావోయిస్టులను కేంద్ర సైనిక బలగాలు ఎన్ కౌంటర్ పేరుతో హతమార్చారని ఆరోపించారు. గిరిజనుల పాదాల క్రింద ఉన్న అటవి భూములలో అపారమైన సంపదలు ఉన్నాయని, వాటిని బడా కార్పొరేట్ శక్తుల దోపిడీకి గురికాకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడుకొంటున్న ఆదివాసి గిరిజన ప్రజలను మావోయిస్టులుగా ముద్రవేసి, వారిని అడవి నుండి బలవంతంగా గెంటివేసే కుట్రలో బాగంగానే అంతిమ యుద్ధం పేరుతో జరుపుతున్న సామూహిక అత్యచారాలు, హత్యలను తీవ్రంగా ఖండించారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని పురస్కరించుకుని ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా సంఘటితంగా ఆదివాసుల జీవించే హక్కుకై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలోని మహిళల కట్టు, బొట్టు ఆచారాలతో పాటు ఆట, పాట, పని, చదువు, ఉద్యోగాల విషయాల్లో చులకన చేయబడుతున్నారని తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కన్వీనర్ నకిరేకంటి చిట్టిబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సామ్రాజ్యవాద విష సంస్కృతిలో బాగంగా మార్కెట్లో సరుకుగా చూసే ప్రపంచ సుందరిమణుల అందాల పోటీలు హైదరాబాద్ లో నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. యావత్ శ్రామిక మహిళాలోకం పురుషాధిక్యత, కుటుంబ హింసకు వ్యతిరేకంగా హక్కుల సాధన, స్త్రీ స్వేచ్ఛ, స్త్రీ పురుష సమానత్వం, సమానవేతనం కోసం పోరాడుతూనే స్త్రీలపై బానిసత్వాన్ని రుద్దే బ్రాహ్మణీయ మనువాద పితృస్వామ్యంపై సంఘటితంగా ఉద్యమించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు.- (ఇఫ్టూ)) రాష్ట్ర అధ్యకుడు ఎన్. సుదాకర్ కోరారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక, ప్రజావ్యతిరే విధానాల మూలంగా పురుషులతో పాటు స్త్రీలు కూడ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి, కనీస జీవన ప్రమాణాలకు దూరం అవుతున్న నేపథ్యంలో మౌనాన్ని వీడి, దోపిడీ, పీడన, అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పీఓడబ్ల్యూ-బీడి కార్మిక మహిళా సంఘం సిహెచ్ కళక్క సూచించారు. మణిపూర్, హర్యాన, గుజరాత్, ఢిల్లీ, ఉత్తర, మధ్య ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో రాజ్యా అణిచివేతలో బాగంగా మహిళలపై జరుగుతున్న హత్యలు, సామూహిక అత్యాచారాలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళలు వర్గపోరాటాలలో బాగస్వామ్యం కావాలని కె. సంజీవ్ విజ్ఞప్తి చేశారు. బీడి కార్మిక హక్కుల పరిరక్షణకు, కరువు భత్యం, బోనస్, పెన్షన్లు, మెరుగైన వేతనాలు, ఉచిత వైద్యం తదితర సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలని ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి పిలుపునిచ్చారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులతో పాటు బలమైన విప్లవ శ్రామిక మహిళా పోరాట నిర్మాణానికై కృషి చేయవలసిందిగా పీఓడబ్ల్యూ(విముక్తి)జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ కోరారు.




## ఓవర్ లోడ్ సమస్యను తక్షణమే పరిష్కరించిన విద్యుత్ శాఖ ఏఈ

యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : మార్చి 29 (వుదయం ప్రతినిధి) : తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తండ లో విద్యుత్ ఓవర్ లోడ్ కారణంగా తండాలో శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తండావాసులు విద్యుత్ సమస్యను మండల విద్యుత్ శాఖ అధికారి బత్తిని బిక్షపతి గౌడ్ దృష్టికి తీసుకరావడంతో ఆయన వెంటనే స్పందించి 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ అందించి విద్యుత్ సమస్యను పరిష్కరించినట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోతు సుధాకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ రాజబాలి, అసిస్టెంట్ లైన్మెన్ సాగర్ నాయక్, సురేష్ నాయక్ ,గుగులోతు శంకర్ నాయక్ ,తండావాసులు పాల్గొన్నారు






















Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.